



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 9 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : శ్రీకాకుళం గురువారం 22 జనవరి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 9 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : SRIKAKULAM THU 22 JANUARY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

## మున్సి'పోల్స్' బరిలో మరో 3 పార్టీలు..!

**పోటీకి సై అంటున్న టీడీపీ, జనసేన, జాగృతి**



- కామన్ సింబల్తో పోటీకి కవిత కసరత్తు
- పోటీకి సిద్ధమంటున్న తెలుగుదేశం పార్టీ
- బరిలోకి దిగనున్న జనసేన
- ఒంటరి పోరుకు గిరిగీసుకున్న బీజేపీ టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయా?
- రాష్ట్రంలో మారనున్న రాజకీయ సమీకరణాలు

**హైదరాబాద్:పెన్ పవర్** ఈ సారి మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. చాలా కాలంగా పోటీకి దూరంగా ఉన్న ఏపీ పార్టీలు తెలంగాణలోకి దూసుకొస్తున్నాయి. వీటికి కవిత పెట్టబోయే కొత్త పార్టీ తోడవుతోంది. అప్పటి వరకు పార్టీ గుర్తు ఫైనల్ కాకుంటే ఇక్కడ పెద్దగా ప్రచారం లేని పార్టీల కామన్ సింబల్పై తమ అనుకూలురను రంగంలోకి దించేందుకు మాజీ ఎమ్మెల్సీ కవిత సిద్ధమవుతున్నారు. ఈ మేరకు యువకులు, మహిళలకు అవకాశం కల్పిస్తామని, అవసరమైతే తాను కూడా వచ్చి ప్రచారం చేస్తానని ఆమె ప్రకటించారు. ఇదిలా ఉండగా 2018 ఎన్ని కల తర్వాత తెలంగాణలో పోటీ చేయని తెలుగుదేశం పార్టీ ఈ సారి

- మిగతా2లో



## ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

**దావోస్ వేదికగా డొనాల్డ్ ట్రంప్**

- ఐరోపాలో వలసలపై నియంత్రణ లేదన్న ట్రంప్
- తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో సాగుతుందన్న ట్రంప్
- దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసినట్లు వెల్లడి

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు
- 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలన్న అయ్యన్న
- సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు

- మిగతా2లో

# ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

## దావోస్ లో చంద్రబాబు విజయయాత్ర!

- దావోస్ లో సీఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ కీలక భేటీ
- అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ఫిబ్రవరి 15 తర్వాత శంకుస్థాపన చేయాలని నిర్ణయం
- రాష్ట్రంలో హోటల్, పర్యాటక రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు
- ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ముందుకు రావాలని కాలిబో సంస్థకు ఆహ్వానం




**పెన్ పవర్ డెస్క్:**ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలమునకలై ఉన్నారు. దావోస్ పర్యటన మూడో రోజున ఆయన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడమే లక్ష్యంగా జరిపిన ఈ చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఉక్కు, పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కీలక రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం అయింది.

**అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ముహూర్తం ఖరారు**

దావోస్ లోని ఏపీ లాంజ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నిర్మించ తలపెట్టిన భారీ ఉక్కు కర్మాగారం పురోగతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూసేకరణ వంటి అంశాలపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా

- మిగతా2లో

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం
- హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో కీలక పరిణామం
- వివిధ మంత్రిత్వ శాఖల అభిప్రాయాలను సేకరిస్తున్న హోంశాఖ
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణకు సన్నాహాలు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చర్యతో రాజధానిపై ఉన్న అనిశ్చితికి తెరపడనుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. 2024 జూన్ 2తో ఆ గడువు

- మిగతా2లో






## ఏపీకి రావాలంటూ ఫిన్టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం


**దావోస్లో వ్యాపార దిగ్గజాలతో లోకేశ్ చర్చలు**

- దావోస్లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి లోకేశ్ బిజీబిజీ
- విశాఖలో టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు జెరోధాకు ప్రతిపాదన
- గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాలపై జపాన్ సంస్థ 'జెరా'తో కీలక చర్చలు
- విశాఖలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని స్కేల్ ఏఐకి ఆహ్వానం
- ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన గ్లోబల్ కంపెనీలు

- మిగతా2లో

## మాపై భారీగా పన్నులేయండి

**400 మంది సంపన్నుల డిమాండ్**



- టైమ్ టు విన్ పేరిట సంతకాలు చేసి బహిరంగ లేఖ విడుదల
- సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన
- ప్రపంచంలో అసలు సిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కోరుకుంటున్నామని వెల్లడి

- మిగతా2లో

## ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో నిరాశ




- రెగ్యులర్ బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించిన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప
- రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు
- ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచన

- మిగతా2లో

## రికార్డు స్థాయిలో రూపాయి పతనం

- డాలర్తో పోలిస్తే రికార్డు కనిష్ఠానికి పడిపోయిన రూపాయి
- ఒక దశలో 91.74 స్థాయికి చేరిన మారకం విలువ
- బంగారం, వెండి దిగుమతులు పెరగడం ఒక కారణం
- దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల తరలింపు ప్రభావం
- అంతర్జాతీయ వాణిజ్య యుద్ధ భయాలు కూడా పతనానికి మరో కారణం

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

### ఆరోగ్యం కోసం 'డిజిటల్ ఉపవాసం'

సాంకేతిక విప్లవం మూడు ట్యాబులు ఆరు స్మార్ట్‌ఫోన్లుగా విస్తరిస్తోంది. కంప్యూటర్ యుగంలోంచి డిజిటల్ యుగంలోకి అడుగిడిన నవ్య ఏఐ నరుడి జీవనశైలి సమూలంగా మారిపోయింది. డిజిటల్ వెలుగులు మానవాళి కళ్లకు నీలి తెరలు కప్పేస్తున్నాయి. అంతర్జాలం విశ్వవ్యాప్తం అయ్యింది. భూమి కుగ్రామంగా రూపాంతరం చెందింది. దేశ సరిహద్దులు రేఖామాత్రంగా మిగిలిపోయాయి. స్మార్ట్‌ఫోన్ ఉపకరణం మనవ శరీరంలో మరో అంగమై తిష్ట వేసింది. స్మార్ట్‌ఫోన్ లేకుండా బతుకులు అంధకారమయం అయ్యాయి. సమాచార సేకరణ, కమ్యూనికేషన్, వ్యాపారం, విద్య, వినోదాల కోసం తెరలను ఆశ్రయిస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ నీలి తెరలకు బానిసలుగా మారిపోతున్నాం. ప్రపంచ మానవాళి రోజుకు సగటున 6.5 – 7.0 గంటల పాటు స్క్రీన్ టైమ్ గడుపుతున్నారు. ఇండియాలో సహితం సగటున 5.0 – 7.4 గంటల పాటు స్మార్ట్ తెరలకు అతుక్కుపోతున్నారు. స్మార్ట్‌ఫోన్ దూరమైతే ప్రాణం పోయినంత పని అవుతున్నది. స్మార్ట్ తెరలు దూరమైతే ఊపిరి ఆగినంత అనుభవం కలుగుతోంది. మన జీవితాలు సాంకేతిక తెరలకు అంకితమై పోయాయి. స్మార్ట్‌ఫోన్, ఐప్యాడ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్, టివీ, టాబ్లెట్ లాంటి స్మార్ట్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు మన ఇండ్లల్లో నిత్యావసరాలు అయ్యాయి. పని పిల్లల నుంచి పండు ముసలి వరకు అందరూ ప్రతి రోజు గంటల పాటు అవసరం ఉన్నా లేకున్నా ఆయా కాంతివంతమైన తెరలకు అతుక్కుపోతున్నారు. రోజులు, వారాలు, మాసాలు, ఏండ్ల పాటు స్క్రీన్ టైమ్ పెరగడంతో మన శరీరాలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. స్క్రీన్ టైమ్ పెరగడం కారణంగా మానసిక ఒత్తిడి పెరగడం, ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, పనిలో ఉత్పాదకత పడిపోవడం, కంటి జబ్బులు కమ్ముకోవడం, మయోపియా, మెడనొప్పులు, భుజంనొప్పులు, తలనొప్పి, మెదడుపై తీవ్ర ప్రభావాలు చూపడం లాంటి ప్రమాదకర ప్రతికూల లక్షణాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగాల్లో భాగంగా రోజుకు 8 – 10 గంటలు నీలి తెరల ముందు స్మార్ట్ వర్క్ చేసే ఉద్యోగుల ఆరోగ్యాలు గాల్లో దీపాలు అవుతున్నాయి. పిల్లలు, విద్యార్థులు, యువత, మహిళలు సహితం అనవసరమైన, ప్రయోజనం లేని సామాజిక మాధ్యమాల్లో తలదూర్చి తమ విలువైన సమయం, ఆరోగ్యాలకు కోల్పోతున్నారు. ఈ ప్రమాదకర సమస్యకు విరుగుడుగా వచ్చిందే "డిజిటల్ ఉపవాసం" లేదా "డిజిటల్ ఫాస్టింగ్" అనబడే సానుకూల ప్రక్రియ అని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి నిర్దిష్ట సమయం (గంటలు లేదా రోజుల పాటు) పాటు డిజిటల్ తెరలను దూరంగా ఉండడాన్ని "డిజిటల్ ఉపవాసం" లేదా "డిజిటల్ ఫాస్టింగ్" అని నిర్వచిస్తున్నారు. డిజిటల్ తెరలను విరామం ఇవ్వడం ద్వారా కళ్లకు విశ్రాంతి, మనసుకు ప్రశాంతత, శారీరక ఉపశమనం, సరిగ్గా నిద్రపోవడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. రోజుకు కొన్ని గంటలు లేదా వారంలో ఒకటి లేదా అంత కన్న ఎక్కువ రోజులు స్క్రీన్‌లకు దూరంగా ఉండడం మన దినచర్యలో భాగం కావాలి. 20-20-20 నియమం ప్రకారం, తెరల ముందు 20 నిమిషాల గడిపిన తర్వాత 20 అడుగుల దూరంలో ఉన్న ఏదైనా వస్తువులను కొన్ని సెకన్ల పాటు చూడడం అలవర్చుకోవాలి. తెరల్లో మునిగినపుడు గదిలో సరైన వెలుతురు ఉండే విధంగా చూసుకోవాలి. స్మార్ట్ తెరల్లో మునిగే వారు తరుచుగా నీరు తాగాలి. ఒగ గంట లేదా గంటన్నర తర్వాత ఐదు నిమిషాలు విరామం తీసుకోవడం మరువరాదు. వీటితో పాటు రోజుకు కనీసం 4 – 5 గంటల పాటు తెరలను మూసి వేసి డిజిటల్ ఉపవాస వ్రతం పట్టాలి. స్క్రీన్ టైమ్ తగ్గించడాన్ని 'డిజిటల్ డీటాక్స్'గా అర్థం చేసుకోవాలి. డిజిటల్ ఉపవాసం తీసుకున్న సమయాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులతో సరదాగా గడుపుతూ మానసిక శారీరక ఉపశమనం పొందాలి. కరోనా తర్వాత ఆన్‌లైన్ కోర్సులు లేదా తరగతుల ఉద్యమం రావడంతో పరిస్థితులు మన చేయి దాటాయి. పిల్లలు, యువత చేతుల్లో మనమే స్మార్ట్ ఫోన్లు పెట్టాల్సిన అగత్యం ఏర్పడింది. స్క్రీన్ నుంచి విరామం తీసుకోవడం మన జీవనశైలిలో భాగం చేసుకోవాలి. వారానికి కనీసం ఒక రోజు డిజిటల్ ఉపవాసం ఆచరించాలి. రోజుకు కొన్ని గంటలు 'డిజిటల్ ఫాస్టింగ్'ను ఆశ్రయించాలి. 'డిజిటల్ ఫ్రీ జోన్' సమయంలో పుస్తకాలు చదవడం, ఆత్మీయులతో గడపడం, నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం, ఆఫ్‌లైన్ కార్యాలకు పూనుకోవడం లాంటివి ఆచరణలో పెట్టాలి. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండడం మంచిది. రాత్రి సమయంలో తెరలకు లొంగితే నీలి కాంతి తెరల వల్ల మెలటోనిన్ హార్మోన్ల విడుదల తగ్గి నిద్రకు అంతరాయం కలుగుతుంది. డిజిటల్ ఉపవాసాలను ఆచరణలో పెడుతూ మనసు, మెదడులను సాంకేతిక విష వలయం నుంచి విముక్తి చేయాలి. డిజిటల్ స్క్రీన్‌టైమ్‌ను తగ్గిస్తూ, శారీరక మానసిక వికాసానికి పునాదులు వేద్దాం. రోజుకు కొన్ని గంటల పాటు తెరలకు విడాకులు ఇద్దాం. ముఖ్యంగా నేటి పిల్లలు, యువతను డిజిటల్ తెరలకు దూరంగా ఉంచడానికి డిజిటల్ ఉపవాస ప్రక్రియను ఆచరణలోకి తీసుకొని వద్దాం.

# ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

ఐరోపా సరైన దిశలో పయనించడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐరోపాలో వలసలపై సరైన నియంత్రణ లేదని అన్నారు. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు.ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. వివిధ దేశాలపై సుంకాల విధించడం ద్వారా తమ వాణిజ్య లోటును గణనీయంగా తగ్గించామని ఆయన తెలిపారు. వెనెజువెలాకు ఇప్పుడు సమర్థవంతమైన కొత్త నాయకత్వం లభించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా తప్ప మరే ఇతర దేశం కూడా సురక్షితంగా ఉంచలేదని ఆయన స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్ కొనుగోలుపై తక్షణమే చర్చలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. డెన్మార్క్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. డెన్మార్క్ కృతజ్ఞత లేని దేశమని ఆయన అభివర్ణించారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత గ్రీన్‌ల్యాండ్‌ను తిరిగి అప్పగించడం అమెరికా చేసిన పొరపాటని ఆయన అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీ చేతిలో ఓడిపోయిన డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌ను కాపాడుకోలేకపోయిందని ఆయన గుర్తు చేశారు. డెన్మార్క్ మరియు గ్రీన్‌లాండ్ ప్రజల పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు
# సుప్రీం కోర్టులో నిరాశ

ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప తమ డిఫాల్ట్ బెయిల్ ను రెగ్యులర్ బెయిల్ గా మార్చాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు, నిందితులకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సింది ట్రయల్ కోర్టేనని స్పష్టం చేసిన ధర్మాసనం, నాలుగు వారాల గడువు ఇస్తూ ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. డిఫాల్ట్ బెయిల్ ఇచ్చిన సందర్భంగా విధించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది.

**మద్యం కేసు నేపథ్యం**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరిగాయని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా 'జే బ్రాండ్' పేరుతో ప్రజలను నిలువుదోపిడి చేశారని తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఈ వ్యవహారంపై లోతైన విచారణకు ఆదేశించింది.దీంతో అప్పటి మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు కాగా, పలువురిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఇప్పటికే కొందరు నిందితులకు బెయిల్ లభించగా, మరికొందరు ఇంకా జైలులోనే ఉన్నారు. ఇంకొందరు నిందితులుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

# ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్రాన్ని టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కీలక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్య, ఆర్‌టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తన పర్యటనను వేగవంతం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) సదస్సులో భాగంగా ఆయన ఫిన్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, స్పష్టమైన ప్రతిపాదనలతో వారిని ఏపీకి ఆహ్వానించారు.

**విశాఖలో టెక్ హబ్.. జెరోధాకు ప్రతిపాదన**

ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'జెరోధా' ఫౌండర్ నిఖిల్ కామత్‌తో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా అక్కడ ఒక టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథంలు, డేటా అనలిటిక్స్‌పై ఈ కేంద్రం దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం కావాలని, యువ పారిశ్రామికవేత్తలకు లీడ్ మెంటర్‌గా వ్యవహరించాలని ఆహ్వానించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. లోకేశ్ ప్రతిపాదనలపై స్పందించిన నిఖిల్ కామత్, వాటిని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**గ్రీన్ ఎనర్జీపై జపాన్ సంస్థ 'జెరా'తో చర్చలు**

పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రసిద్ధి చెందిన జపాన్ సంస్థ 'జెరా' (జీజు=ూ) గ్లోబల్ సీఈవో, ఛైర్మన్ యుకియో కానితో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, సమీప ప్రాంతాల్లో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఇక్కడ తయారైన లో-కార్బన్ అమ్మోనియాను జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను ఆయన వివరించారు.

పారిశ్రామిక అవసరాల కోసం రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, అలాగే రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లలో ఉద్గారాలను తగ్గించేందుకు ఏపీ జెన్‌కో, ఎన్టీపీసీలతో కలిసి పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. దీనిపై యుకియో కాని సానుకూలంగా స్పందిస్తూ, భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్‌లను అభివృద్ధి చేయడంపై తాము దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

**ఏఐ రంగంలోకి 'స్కేల్ ఏఐ'కి ఆహ్వానం**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న 'స్కేల్ ఏఐ' (ాఖ్రీవ ూ×) గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్‌తోనూ మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. సుమారు 29 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగిన ఈ సంస్థ అమెరికా రక్షణ శాఖ, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి దిగ్గజాలకు సేవలందిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో 'స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు.ఆర్టీఐహెచ్ (రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్) భాగస్వామ్యంతో ఏఐ భద్రత, గవర్నెన్స్‌పై ఒక ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఏఐ అప్లికేషన్ల కోసం తమ ప్లాట్‌ఫామ్‌ను అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏఐ అక్షరాస్యతను పెంచే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ విజన్‌ను ప్రశంసించిన ట్రెవర్, పెట్టుబడి ప్రతిపాదనలను తమ బోర్డు దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని చెప్పారు.

# ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

- మొదటి పేజి తరువాయి

అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్టీల్ ప్లాంట్ కు శంకు స్థాపన చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి జాప్యం ఉండదని, అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి అనుమతులు సాధించాలని మంత్రులకు సీఎం సూచించారు. ప్లాంట్ పురోగతిని మంత్రి లోకేశ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆదిత్య మిట్టల్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

**ఏపీలో పర్యాటకానికి పెద్దపీట**

ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ 'తమారా లీజర్' సీఈవో సృష్టి శిబులాల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడులకు ఏపీ ఇప్పుడు పూర్తిగా సిద్ధంగా ఉందని ("ఏపీ ఈజ్ అన్ లాక్") తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ, కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లోనూ అద్భుతమైన టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయవచ్చని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పర్యాటక ప్రాంతానికి రోడ్లు, విమానాశ్రయాల కనెక్టివిటీ ఉందని, హోటల్ రంగానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. పర్యాటకం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సీఎం వివరించారు.

**ఎకో-టూరిజం, హోమ్ స్టే లపై తమారా ఆసక్తి**

ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై తమారా లీజర్ సంస్థ సానుకూలంగా స్పందించింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పర్యావరణ హితమైన 'ఎకో-టూరిజం' పార్కులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం సహా ఇతర ప్రాంతాల్లో 'హోమ్ స్టే' ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. 'కమ్యూనిటీ ఫస్ట్' అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారిని కూడా ఈ ప్రాజెక్టులలో భాగస్వాములను చేస్తామని సీఎంకు వివరించారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పూర్తి సహకారం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్యాభివృద్ధి**

టెక్నాలజీ రంగంలోనూ ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటి, సీఈవో స్కాట్ శాండ్స్ఫెర్ తో సీఎం చర్చలు జరిపారు. ఇప్పటికే వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలో ఏఐ అకాడెమీ ద్వారా యువతకు శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించి, మరింత మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సీఎం ప్రతిపాదించారు. విశాఖపట్నం మధురవాడలోని ఐటీ సెజ్ లో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కాలిబో సంస్థను చంద్రబాబు ఆహ్వానించారు.

# అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- మొదటి పేజి తరువాయి

'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన స్పీకర్ల మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల పట్ల శాసన వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనం అంశంపై అయ్యన్నపాత్రుడు కీలక ప్రసంగం చేశారు.ఎమ్మెల్యేలు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులని, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం వారి ప్రాథమిక బాధ్యత అని స్పీకర్ గుర్తు చేశారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకుని పంపిన ప్రతినిధులు సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని స్పష్టంగా చెప్పారు. శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడే ప్రజల సమస్యలు చర్చకు వస్తాయని అన్నారు. ఈ అంశంపై లోక్‌సభ స్పీకర్‌తో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అయ్యన్నపాత్రుడు కోరారు. శాసనసభ వ్యవస్థను మరింత బాధ్యతాయుతంగా మార్చాలంటే ఇలాంటి సంస్కరణలు తప్పనిసరిగా అవసరమని అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యేల హాజరు తప్పనిసరిగా ఉండేలా 'నో వర్క్.. నో పే' విధానం అమలైతే, శాసనసభ పనితీరు మెరుగుపడుతుందని, ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## మున్సి'పోల్స్' బరిలో
# మరో 3 పార్టీలు..!

- మొదటి పేజి తరువాయి

పోటీకి రెడీ అవుతోందని తెలుస్తోంది. దీంతో పాటు ఆ పార్టీకి ఏపీలో మిత్రపక్షంగా ఉన్న జనసేన కూడా బరిలోకి దిగేందుకు రెడీ అవుతోంద ని సమాచారం. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ ఎన్ని కల సన్నాహక పనులను ప్రారంభించినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల అవసరాలకు అనుగుణంగా వాటిని పునర్నిర్మించే ప్రణాళికలతో, పార్టీ తెలంగాణలోని వివిధ స్థాయిలలోని తన రాజకీయ కమిటీలను రద్దు చేసింది. పొత్తుపై బీజేపీతో చర్చలు త్వరలోనే జరిగే అవకాశం ఉందని తెలంగాణకు చెందిన నాయకుడొకరు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తమ పార్టీ పొత్తులు లేకుండా మున్సిపల్ ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేస్తుందని ప్రకటించడంతో అనిశ్చితి కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్లో టీడీపీ, జనసేనతో బీజేపీకి పొత్తు ఉంది. ఇక్కడ వేర్వేరుగా పోటీ చేస్తారా..? లేక టీడీపీ.. జనసేన కలిసి బరిలోకి దిగుతాయా..? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆగస్టు 2024లో తెలంగాణ పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో, రాష్ట్రంలో పార్టీని పునరుద్ధరించి బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంస్థాగత పునర్నిర్మాణం, సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని కూడా ఆయన నాయకులను కోరారు. ఈ నేపథ్యంలో, తెలంగాణలో టీడీపీ, జనసేన మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయవచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఏది ఏమైనా మరో మూడు రాజకీయ పార్టీలు తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తుండటంతో ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపబోతోందనేది హాట్ టాపిక్ గా మారింది.

# రికార్డు స్థాయిలో రూపాయి పతనం

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది. మార్కెట్‌లో నెలకొన్న పలు ప్రతికూల పరిణామాల మధ్య ఒక్కరోజే 77 పైసల మేర విలువను కోల్పోయింది.నిన్న 90.97 వద్ద ముగిసిన రూపాయి, ఇవాళ ఉదయం 91.05 వద్ద బలహీనంగా ప్రారంభమైంది. ట్రేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది. బంగారం, వెండి దిగుమతులు పెరగడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఖీ××లు) దేశీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకోవడం పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది.మరోవైపు అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య యుద్ధ భయాలు, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందన్న వార్తలు వంటి అంతర్జాతీయ అంశాలు కూడా రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. వీటికి తోడు దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల్లో కొనసాగడం రూపాయి విలువను మరింత బలహీనపరిచిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్‌లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- మొదటి పేజి తరువాయి

ముగియడంతో, ఏపీకి స్వతంత్ర రాజధానిని అధికారికంగా ప్రకటించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, అమరావతిని రాజధానిగా ఖరారు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ఒక నివేదిక పంపింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, చేపట్టిన నిర్మాణాల వివరాలతో కూడిన నోట్‌ను సమర్పించింది.ఈ నివేదికను పరిశీలించిన కేంద్ర హోంశాఖ, దీనిపై తదుపరి చర్యలు ప్రారంభించింది. రాజధాని ఎప్పటి నుంచి అమల్లోకి రావాలో స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా, 2024 జూన్ 2 నుంచే వర్తింపజేయాలని రాష్ట్రం విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతిపాదనపై పట్టణాభివృద్ధి, న్యాయ, వ్యవసాయ శాఖలతో పాటు నీతి ఆయోగ్ అభిప్రాయాలను కూడా కేంద్ర హోంశాఖ సేకరిస్తోంది.అన్ని శాఖల నుంచి అభిప్రాయాలు అందిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పంపనున్నారు. క్యాబినెట్ ఆమోదం లభించగానే, పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణ కోసం బిల్లును ప్రవేశపెడతారు. ఈ చట్టసవరణతో అమరావతికి రాజధానిగా శాశ్వత భద్రత, చట్టపరమైన గుర్తింపు లభిస్తుంది. తద్వారా భూములిచ్చిన రైతులకు, పెట్టుబడిదారులకు భరోసా కలుగుతుందని, రాజధాని నిర్మాణ పనులు వేగవంతమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

## మాపై భారీగా పన్నులేయండి

భవిష్యత్ ప్రణాళికలు వేసుకుంటూ, కొత్త అవకాశాలను వెతుక్కుంటూ ప్రతిఏటా దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు (డబ్ల్యూఈఎఫ్) వ్యాపారవేత్తలు వస్తుంటారు. ఈ నేపథ్యంలో 400 మంది సంపన్నులు వినూత్న డిమాండ్ చేశారు. తమపై భారీగా పన్నులు విధించాలని ఇచ్చిన పిలుపు ఆశ్చర్యపరుస్తోంది 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఈ బృందం.. "ఇఅవ్ శీ ఔఱఅ" పేరిట సంతకాలు చేసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. సూపర్ రిచ్ వ్యక్తులకు, మిగతా మానవాళికి మధ్య అంతరం నానాటికీ పెరుగుతోందని హెచ్చరించారు. దానిని రూపుమాపాలంటే ధనవంతులపై అత్యధిక పన్నులు విధించాలన్నారు. ప్రజా జీవితం, రాజకీయ వ్యవస్థలను సంపన్నులు ప్రభావితం చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ భారీ సంపద ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తోందని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. "భారీ సంపద కలిగిన కొందరు మన ప్రజాస్వామ్యాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వాలను స్వాధీనం చేసుకున్నారు. మీడియా స్వేచ్ఛను హరించారు. ఆవిష్కరణలపై పట్టు బిగించారు" అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. "అసలుసిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను తిరిగి కోరుకుంటున్నాం. ఆ దిశగా ప్రగతిశీల సంపద పన్నులు విధించాలి. ఈ పన్నులతో కుబేరుల జీవన ప్రమాణాలు ఏమాత్రం పడిపోవు. పైగా ఆరోగ్యం, విద్య వంటి ప్రజాసేవలకు మరిన్ని నిధులు అందుతాయి" అని ఆ లేఖలో పేర్కొన్నారు. భారతదేశంలో సూపర్ రిచ్ వ్యక్తులపై పన్నులు పెంచాలనే ప్రతిపాదనలు, చర్చలు ఉన్నాయి. మన దేశంలో ప్రజల మధ్య అత్యధిక స్థాయిలో ఆదాయ అసమానతలు ఉన్నాయని ఫ్రాన్స్ ఆర్థికవేత్త, 'క్యాపిటల్ ఇన్ 21వ సెంచరీ' పుస్తక రచయిత థామస్ పికెట్టీ గతంలో వ్యాఖ్యానించారు. దీనిని నివారించాలంటే దేశంలో ఉన్న సూపర్ రిచ్ వ్యక్తులపై అధికంగా పన్నులు (ఖ×) విధించాలని సూచించారు.

## ఆదిత్యుని దర్శనం.. ఇక సులభతరం!

- ★ సూర్య క్షేత్రంలో రథసప్తమి సందడి
- ★ ఏర్పాట్లు పూర్తి చేస్తున్న యంత్రాంగం!
- ★ సామాన్య భక్తులకు పెద్దపీట..

అరగంటలోనే దర్శనం

-4లో

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# సమన్వయంతో ఐఎఫ్ఆర్ 2026, రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేద్దాం





- ★ ఏర్పాట్లపై సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- ★ సమీక్ష సమావేశంలో పాల్గొన్న నేవీ ఉన్నతాధికారులు,
- ★ జిల్లా అధికారులు

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, జనవరి 21:**ఫిబ్రవరి 17 నుంచి 20వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) 2026, మిలాన్ విలేజ్ కార్యక్రమాలు అలాగే రాష్ట్రపతి పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐఎఫ్ఆర్, మిలాన్ కార్యక్రమాల ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం, పోలీసు, రక్షణ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాష్ట్రపతి పర్యటనను ప్రోటోకాల్, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

విద్యుత్ పవర్ బ్యాకప్, వైద్య సేవలు, అగ్నిమాపక భద్రత, పీఏ సిస్టమ్, బ్యారికేడింగ్, టెలిఫోన్, ఇంటర్నెట్ సదుపాయాలు, కాన్వాయ్ వాహనాల నిర్వహణ, ప్రజల రవాణా సౌకర్యాలు, తాగునీరు, క్యూలైన్, విశ్రాంతి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. సాంస్కృతిక, జానపద, సంప్రదాయ నృత్య బృందాల ప్రదర్శనలు, మార్చింగ్ కంటింజెంట్ నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. మిలాన్ విలేజ్, క్రూయిజ్ టెర్మినల్ ప్రాంతాల్లో స్టాళ్ల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.

పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ చెత్త సేకరణ, శుభ్రత చర్యలు క్రమబద్ధంగా చేపట్టాలని తెలిపారు. కార్యక్రమాల సమయంలో సముద్రంలో ప్రైవేటు బోట్ల రాకపోకలు, చేపల వేటపై కఠిన పర్యవేక్షణ ఉండాలన్నారు. అతిథుల రాకపోకలు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయ సందర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలు పక్కాగా ఉండేలా చూడాలని ఆదేశించారు.

సుందరీకరణ, సివిల్ వర్కులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

ఐఎఫ్ఆర్, మిలాన్ 2026 నేపథ్యంలో నగర పరిధిలోని పార్కులు, ప్రధాన రహదారులు, పర్యాటక ప్రాంతాల్లో సుందరీకరణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులేమైనా మిగిలి ఉంటే వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

ఐఎన్ఎస్ డేగా నుంచి మారుతీ జంక్షన్ వరకు రోడ్డు పనులు వేగవంతం చేయాలని, సర్దార్ వల్లభభాయ్ పటేల్ వంతెనను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. సంకల్ప్ విలేజ్ సందర్శన నేపథ్యంలో పినగాడి వేపగుంట రోడ్డు పనుల్ని కూడా వేగంగా పూర్తిచేయాలన్నారు. పోర్టు, హెచ్పీసీఎల్, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, ఎన్హెచ్ఏఐ పరిధిలో చేపట్టాల్సిన సివిల్ వర్కులు, సుందరీకరణ పనులు వాయువేగంతో పూర్తి చేయాలని ఆదేశించారు.

ఫిబ్రవరి 18న ఫ్లీట్ రివ్యూ, 19న మిలాన్ సిటీ పరేడ్

నేవీ కమోడర్లు అమీ మాథ్యూ, రజనీష్ శర్మ మాట్లాడుతూ, ఈ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి 73 మంది అతిథులు, 22 దేశాల నేవీ షిప్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు మిలాన్ విలేజ్ కార్యక్రమం కొనసాగుతుందని, 18న రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, 19న సిటీ పరేడ్‌తో పాటు మిలాన్ ప్రారంభోత్సవం ఉంటుందని వివరించారు.

19, 20 తేదీల్లో మిలాన్ హార్బర్ ఫేజ్, 21 నుంచి 25 వరకు సీ ఫేజ్ నిర్వహిస్తామని చెప్పారు. ఫ్లీట్ రివ్యూకు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా, మిలాన్ విలేజ్ కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి, సిటీ పరేడ్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ వేడుకల్లో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నారని వెల్లడించారు.

ఈ సమావేశంలో నేవీ ఉన్నతాధికారులతో పాటు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ విద్యాధరి, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, డీసీపీ మణికంఠ చందోలు, ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ అనాధికార కట్టడాలపై కొరడా ఝులిపించిన పట్టణ ప్రణాళిక విభాగం




పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

### నిబంధనలకు విరుద్ధ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవు: ఏసిపి మధుసూదన్

**విశాఖ తూర్పు, పెన్ పవర్, జనవరి 21:**జీవీఎంసీ తూర్పు జోన్ పరిధి 13 వ వార్డు స్వర్ణ వార్డు 5 పరిధి లక్ష్మీ నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అదనపు అంతస్తు నిర్మాణాన్ని పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి మధుసూదన్ ఆదేశాలతో బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సూరిబాబు ప్లానింగ్ సెక్రటరీ పుష్పలత, పర్యవేక్షణలో అదనపు అంతస్తు భవన నిర్మాణ స్లాబ్ కూల్చివేశారు. జోన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా లేదా అదనపు అంతస్తుల,అనధికార కట్టడాలపై కఠిన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.జీవీఎంసీ సిబ్బంది పట్టణ ప్రణాళిక కార్యదర్శులు స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు. పట్టణ ప్రణాళిక తీసుకున్న చర్యలపై స్థాని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు పలుమార్లు అధికారులు దృష్టికి బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని, స్థానిక నివాస ప్రాంతాలలో బహులంతా నిర్మాణాలపై ఇప్పుడు తీసుకున్న చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గిరిజన ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనులకు అలసత్వం వద్దు






- ★ అరకు పార్లమెంట్ సభ్యులు డా. గుమ్మ తనూజరాణి
- ★ జిల్లా కలెక్టర్ ఏ. ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్, జనవరి 21 :** గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులలో అలసత్వం వద్దు గిరిజన ప్రాంతాలలో పనిచేసే అవకాశం రావడం ఒక గొప్ప వరంగా భావించి , దీనిని అధికారులు, సిబ్బంది ఒక సేవగా భావించి పనిచేయాలని అరకు పార్లమెంట్ సభ్యులు మరియు దిశ కమిటీ చైర్ పర్సన్ డా. గుమ్మ తనూజరాణి పేర్కొన్నారు.

జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ ( దిశ ) సమావేశం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్,అరకు ఎంపీ దిశ కమిటీ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అధికారులు భారంగా కాకుండా,

బాధ్యతగా భావించి పనిచేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలుచేస్తోందని, వాటిపై అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన తెచ్చుకొని చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. ప్రతీ పథకం లబ్ధిదారులకు చేరాలంటే గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అవేర్నెస్ ఉండాలని అప్పుడే ఆ పథకం లబ్ధిదారి వరకు చేరుతుందని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో ఉండే వనరులు వినియోగించుకొని విదంగా వినూత్న ఆలోచనలతో అధికారులు ప్రజల ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ అధికారులు చేసే పనుల గురించి ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని, ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాను మంజూరుచేసిన పనులు ప్రగతిపై ఆమె ఆరా తీశారు. ఎంపీ ల్యాడ్స్ ద్వారా పాఠశాల, అంగన్వాడీ భవనాలు, రహదారులు వంటి పనులలో నిర్లక్ష్యం వహించకుండా వేగవంతం చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రతి దిశ సమావేశానికి అప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి వివరాలు తెలియజేయాలని అన్నరు. మండల ప్రజా పరిషత్ సభ్యులు గ్రామ సచివాలయంలో సిబ్బంది కొరత ఉందని అందుకు ప్రజలు అడిగిన సమాచారం అందించలేకపోతున్నారని, అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. చింతపల్లి, జీకే వీధి, పెదబయలు,ముంచంగి పుట్టు, రంపచోడవరం, అనంతగిరి మండలాల ప్రాంతంలోని రోడ్లు సరిగా లేవని వాటిని మరమ్మతులు చేయాలని సభ్యులు కలెక్టర్ వారి కోరగా అందుకు సంబంధించిన పనులపై ఇప్పటికే జరుగుతున్నట్లయితే త్వరగా పూర్తి చేయాలని కొత్త పనులకు ప్రతిపాదనల వేదిక రూపొందించాలని ఈఈ పిఆర్, ఆర్ అండ్ బి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు ఆదేశించారు.

జిల్లాలో ప్రభుత్వ,మండల పరిషత్ స్కూళ్లలో, ఆశ్రమ పాఠశాలలో, డైనింగ్ సెట్స్, మరుగుదొడ్ల వసతులు సరిగా లేవని సభ్యులు తెలపగా అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ట్రైబల్ వెల్ఫేర్, సమగ్ర శిక్షణ అధికారులకు సూచించారు.చీస 516జు రోడ్డు విస్తరణ పనుల్లో వేగవంతం చేయాలని అరకు చింతపల్లి పాడేరు మీదుగా నిర్మితమవుతున్న పనులకు గ్రామాలలో అవసరం ఉన్న దగ్గర క్రాస్ రోడ్డు జంక్షన్ ల వద్ద డైవర్షన్ ఉండే విధంగా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ హైవేస్, ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు.

జిల్లాలో ఉన్న అంబులెన్సులు పూర్తిస్థాయిలో వినియోగించాలని రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లాలో అందుకు తగినన్ని అంబులెన్స్ లో ఉన్నాయని, వీటిలో ఏమైనా రిపేర్లు ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేయాలని, అందులో పాడై పనికిరాని అంబులెన్సులు ఉంటే ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారి ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలన్నారు. అంబులెన్స కొరతపై ప్రజల నుండి ప్రజా ప్రతినిధుల నుండి అంబులెన్సులపై ఎటువంటి కంప్లైంట్ రాకూడదని జిల్లా వైద్య శాఖ అధికారి వారిని ఆదేశించారు. ప్రజలు అంబులెన్స్ వినియోగం కొరకు ఈ టోల్ ఫ్రీ నెంబర్ 6303921274 కు ఫోన్ చేయాలని తెలిపారు. గిరిజన పాఠశాలలను తప్పనిసరిగా ఏఎన్ఎం హాజరుకావాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ శాఖను సమీక్షిస్తూ జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టబోయే పథకాల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపే ముందు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు. తద్వారా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు త్వరగా మంజ మంజుల ఏవిధంగా చూస్తారని తెలిపారు పి ఎం జె ఎస్ వై, పి ఎం ఎస్ జె వై పథకం ద్వారా జరిగే పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఇంకను బీమా పథకం కింద చేర్పించే విధంగా వారిని గుర్తించి బీమా చేయాలని తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకం కింద స్కిల్ డెవలప్మెంట్ ప్రోత్సహించాలన్నారు. ఉగాది నాటికి పీఎం ఏవైజీ, పీఎం ఏవై గృహాలు పూర్తిచేసుకుని వినియోగంలోకి తేవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. జిల్లాలో సెల్ టవర్లు 542 సాంక్షన్ కాగా అందులో 472 పనిచేస్తున్నావని, మిగతా 70 వివిధ దశల్లో ఉన్నవని తెలిపారు.

జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ జరుగుతున్న రోడ్ల పనులపై దృష్టి సాధించాలని, పనులు నాణ్యతగా ఉండే విధంగా చూడాలని అన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల వైద్య ఆరోగ్యం, విద్య తదితర శాఖలు తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధపై సంబంధిత అధికారులుఎంపీకి వివరించారు. అలాగే పాఠశాలల్లో అమలవుతున్న ముస్తాబు కార్యక్రమం పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమనణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, మండల ప్రజా పరిషత్, కమిటీ సభ్యులు గంగవరం రాజోమంగి రంపచోడవరం అనంతగిరి అరకువేలి చింతపల్లి జీకే వీధి,
హుక్కుం పేట, ముంచంగిపుట్, పాడారు పెదబయలు, విశాఖపట్నం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి నారాయణ మూర్తి, వివిధ శాఖలజిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## చింతపల్లి వారపు సంతలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

- సీఐ వినోద్ బాబు
- ఎస్ఐ వీరబాబు

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 21 :** చింతపల్లిలోబుధవారం వారపు సంతలో పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల అలాగే పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతపల్లి సీఐ వినోద్ బాబు, ఎస్ఐ వీరబాబు సూచించారు.సంతకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో ఫోన్ కాల్స్ మరియు ఇతర సోషల్ మీడియా వేదికగా సాగుతున్న మోసాల గురించి వివరించారు. బ్యాంకు అధికారులమని చెప్పి వచ్చే ఫోన్ కాల్స్ నమ్మి వ్యక్తిగత సమాచారాన్ని గానీ, ఓటీపీలను గానీ ఎవరికీ పంచుకోవద్దని సీఐ వినోద్ బాబు స్పష్టం చేశారు. లాటరీ తగిలిందనో, తక్కువ ధరకే బంగారం ఇస్తామనో వచ్చే ఆశచూపే మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే '1930' అనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం ఎస్ఐ వీరబాబు రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాల బారిన పడేయవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. వారపు సంత కావడంతో పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలకు పోలీసులు ఈ భద్రతా సూచనలు చేశారు. ఈ కార్యక్రమం స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తరాంధ్ర సహకార చక్కెర ఫ్యాక్టరీల, కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లండి. భీశెట్టి బాబ్జీ.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్.** ఉత్తరాంధ్ర కి చెందిన తాండవ, ఏటికొప్పాక, అనకాపల్లి, చోడవరం, భీమసింగి సహకార చక్కెర ఫ్యాక్టరీలు మూతపడతంతో చెరకు రైతులు, కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరుగుతున్న పరిణామాలపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం ఎంపీ భరత్ని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. బుధవారం విశాఖలో ఎంపీని కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ భరత్ నియోజకవర్గ పరిధిలోని భీమసింగి సుగర్స్ మూతపడటంతో ఎస్.కోట, వేపాడా, ఎల్ కోట, కొత్తవలస, జామి,మండలాల్లో చెరకు రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్నారని, మిగిలిన ఫ్యాక్టరీల పరిధిలో కూడా ఇదే పరిస్థితి ఉందని కార్మికులు, ఉద్యోగులు పిఎఫ్, గ్రాట్యుటీ అందక ఇబ్బందులు పడుతున్నారని నాలుగు ఫ్యాక్టరీలు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన మూతపడటంతో కార్మికులు, ఉద్యోగులు ఉపాదిలేక రోడ్డున పడ్డారని సుమారు 40 కోట్ల రూపాయలు కార్మికులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని ఒక్క చోడవరం ఫ్యాక్టరీ మాత్రమే రైతులకు 28 కోట్ల రూపాయలు బకాయి ఉందని, మిగతా ఫ్యాక్టరీలు రైతులకు బకాయిలు లేవని చంద్రబాబు నాయుడు, లోకేష్ ఎన్నికల ముందు సహకార చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అయ్యిందని గుర్తు చేశారు. సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి బాబ్జా ఎంపీ భరత్ ని కోరారు.

## దామోదర్ పట్నాయక్ నేత్రదానం మహోన్నతం



**శ్రీకాకుళం, పెన్ పవర్. జనవరి 21:** నేత్రదానం చేయడం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అదృష్టాన్ని కల్పించవచ్చని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. జిల్లాలోని మంగువారితోటకు చెందిన సాలిహుండం దామోదర్ పట్నాయక్ (44) మృతి చెందగా, వారి నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ప్రతినిధులు కార్నియాలను సేకరించి, విశాఖలోని ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ కు అందజేశారని తెలిపారు. ఈ బృహత్తర కార్యంలో భాగస్వాములైన మృతుని భార్య షర్మిల, కుటుంబ సభ్యులను రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెరగాలని, ఆసక్తి ఉన్నవారు 78426 99321 నంబరును సంప్రదించాలని కోరారు.

## మహాత్మా గాంధీ పేరు తొలగించడం దుర్మార్గం.

★ మహాత్మా గాంధీ ఆశయాలను రెండోసారి హతమార్చే ప్రయత్నమే బీజేపీ ఆలోచన.
★ కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి.



**అరకులో పెన్ పవర్ 21:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం తీవ్ర అన్యాయం అని ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అరకు నియోజకవర్గం, మండలం, పెద్దలబుడు పంచాయతీ సికోలనీ వద్ద మహాత్మా గాంధీ చిత్రపటాలు పట్టుకుని నిరసన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాచిపెంట శాంతకుమారి అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతక బుల్లిబాబు ఆదేశాల మేరకు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ బీజేపీ పార్టీ పార్లమెంట్ సమావేశాల్లో మహాత్మా గాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం నుంచి తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు, గాంధేయ సిద్ధాంతాలకు విరుద్ధమైన చర్య అని తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ ఆశయాలను రాజకీయంగా రెండోసారి హతమార్చే ప్రయత్నం అని వ్యాఖ్యానించారు.

ఈ మార్పు వల్ల ప్రతి రాష్ట్రానికి సుమారు రూ. 4,000 కోట్ల వరకు అదనపు భారం పడే అవకాశం ఉందని, దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పేదలు, కూలీలు, గ్రామీణ ప్రజలపై ఆర్థిక భారం మోపే చర్యగా అభివర్ణించారు. 5 షెడ్యూల్ పరిధిలోని గిరిజన ప్రాంతాల్లో ఈ నిర్ణయం వల్ల గిరిజన హక్కుల చట్టాలకు తీవ్ర భంగం కలుగుతుందని, ఉపాధి హామీ పథకం బలహీనపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని, గిరిజన ప్రాంతాల్లోని కూటమి ప్రభుత్వ నాయకులు కూడా మౌనం విడిచి గిరిజనుల పక్షాన స్పష్టంగా మాట్లాడాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో
ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు,
ఓబీసీ అల్లూరి జిల్లా చైర్మన్ కన్నూరి ప్రవీణ్,
యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టం నాయక్, బలబద్దర్,
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి భగత్ రామ్,
మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు కొర్రమితుల, కిల్లో వాణి, గంజాయి జ్ఞానసుందరి,
తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యుని దర్శనం.. ఇక సులభతరం!

★ సూర్య క్షేత్రంలో రథసప్తమి సందడి
★ ఏర్పాట్లు పూర్తి చేస్తున్న యంత్రాంగం!
★ సామాన్య భక్తులకు పెద్దపీట.. అరగంటలోనే దర్శనం

**శ్రీకాకుళం : పెన్ పవర్.** భానుడి జన్మదినోత్సవమైన రథసప్తమి వేడుకలకు అరసవల్లి క్షేత్రం ముస్తాబవుతోంది. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు స్వామివారి దర్శనం క్యూలైన్లలో భారంగా మారకుండా, ఈసారి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం ఒక అద్భుతమైన 'వ్యూహ రచన' చేసింది. మ్యాప్ మొదలుకొని క్షేత్రస్థాయి వసతుల వరకు ప్రతి అడుగులోనూ భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

ఆరు వరుసల వ్యూహం.. అరగంటలో దర్శనం!

రద్దీని క్రమబద్ధీకరించేందుకు మొత్తం ఆరు సెక్టార్లుగా ఆలయ పరిసరాలను విభజించారు. గతంలో గంటల తరబడి వేచి చూసే పరిస్థితిని మార్చుతూ, గుడి లోపలి వరకు ఆరు వరుసల క్యూలైన్లను నిర్మించారు.

సెక్టార్ల వారీగా విభజన :

సెక్టార్ 1: మామిడి తోట జంక్షన్ నుండి అసిరితల్లి ఆలయం మీదుగా వెళ్లే మార్గం. ఇక్కడ రూ. 100, ఉచిత క్యూ లైన్లు ఉంటాయి.

సెక్టార్ 2: ఇంద్ర పుష్కరిణి ప్రాంతం. ఇక్కడ ఉచిత దర్శనం, రూ. 100 భక్తుల కోసం వెయిటింగ్ కంపార్ట్‌మెంట్లు ఉన్నాయి.

సెక్టార్ 3, 3ఏ: బొంపడ వీధి నుండి వైకుంఠ ద్వారం (ఉత్తర ద్వారం) వరకు ఉండే వి.ఐ.పి ఎంట్రీ మార్గం. దీన్నే ఈసారి కొత్తగా ప్రతిపాదించారు. ఫలితంగా ప్రజా ప్రతినిధులకు, సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదు. వీఐపీలు దర్శనం అనంతరం గుడి వెనకనుంచి తిరిగి అదే ద్వారం గుండా బయటికి వస్తారు.

సెక్టార్ 4: ప్రధాన ఆలయ లోపలి భాగం. అన్ని లైన్లు వేరువేరుగా ఇక్కడే కలుస్తాయి. ఇక్కడ భక్తులు వేరువేరుగా, సులువుగా దర్శించుకునేలా వేదికలను ఎత్తుల వారీగా సిద్ధం చేశారు. ఆరు వరుసల్లో వేరువేరుగా సులువుగా దర్శనం కల్పించేందుకు అడుగు, రెండు, మూడు అడుగులు చొప్పున ఏర్పాట్లు ఉన్నాయి.

సెక్టార్ 5: బ్రాహ్మణ వీధి. ఆలయ దర్శనం తర్వాత భక్తులు బయటకు వెళ్లే మార్గం. అక్కడే ప్రసాద కౌంటర్లు, చెప్పుల స్టాండ్లు కూడా సిద్ధంగా ఉన్నాయి.

సెక్టార్ 6: మిల్ జంక్షన్ నుండి అసిరితల్లి ఆలయం వరకు ఉండే ప్రధాన రహదారి (శ్రీకాకుళం నుండి కళింగపట్నం రోడ్డు). గతంలో ఒక దాత (డోనార్) పాస్‌తో నలుగురిని అనుమతించే పద్ధతిని తీసేసి, ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత పాస్ ఇవ్వడం ద్వారా పారదర్శకత పెంచారు.

అడుగడుగునా కొబ్బరి చలువ.. నిరంతర నీటి ధార!

క్యూలైన్లలో గంటల తరబడి నిలబడే భక్తులు ఎండకు ఇబ్బంది పడకుండా భారీ ఎత్తున కొబ్బరి చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. వీటి కింద నిరంతరాయంగా మంచినీరు అందించేలా స్టీల్ సర్వీస్ లైన్లను, స్టీల్ గ్లాస్ లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఈసారి ఉచితంగా లక్షకు పైగా లడ్డూ ప్రసాదాలను పంపిణీ చేసేందుకు యంత్రాంగం సిద్ధమైంది.

టెక్నాలజీతో భద్రతా వలయం:

ఆలయ పరిసరాల్లో చిన్న అపశ్రుతి కూడా చోటు చేసుకోకుండా 257 సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. వీటిని పర్యవేక్షించేందుకు ఆలయం పక్కనే ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ సిద్ధమైంది. నగరం వెలుపల నుంచే భక్తుల ప్రవాహాన్ని ట్రాక్ చేసేలా ట్రాఫిక్ కంట్రోల్ యూనిట్లను ఏర్పాటు చేశారు. అలాగే మ్యాప్‌లో చూపిన విధంగా సెక్టార్ 1, 2, 5 ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు, పబ్లిక్ టాయిలెట్లు అందుబాటులో ఉంచారు.

ట్రాఫిక్ తిప్పలకు చెక్.. వి.ఐ.పిల కోసం సరికొత్త రూట్!

వాహనాల రద్దీని నివారించేందుకు కలెక్టర్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలో వి.ఐ.పి వాహనాలు సింహద్వారం వరకు వెళ్లి తిరిగి అదే దారిలో వెనక్కి వచ్చేవి. ఈసారి వాటిని అసిరితల్లి ఆలయం ఎదురుగా ఉన్న రోడ్డు మీదుగా లక్ష్మీ నగర్ మీదుగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం రోడ్డులోకి బయటకు పంపేలా ఏర్పాట్లు చేశారు. సాధారణ ప్రజల వాహనాల కోసం 80 ఫీట్ల రోడ్డు (సెక్టార్ 9) వద్ద విశాలమైన పార్కింగ్ కల్పించారు. దర్శనం ముగిసిన తర్వాత ప్రతి భక్తుడు బ్రాహ్మణ వీధి (సెక్టార్ 5) గుండా బయటకు రావాలి.

సామాన్య భక్తులకు పెద్దపీట ;

ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. "రథసప్తమి రోజున సుమారు 2 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాం. మా ప్రధాన లక్ష్యం సామాన్య భక్తులకు పెద్దపీట వేయడమే. గుడి లోపలి వరకు ఆరు క్యూలైన్ల వరుసలను ఏర్పాటు చేయడం ద్వారా అరగంటలోనే దర్శనం పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. భక్తులెవరూ తొందరపడకుండా, యంత్రాంగానికి సహకరించి ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవాలని" ఆకాంక్షించారు.

# పర్యావరణం, రైతుల ప్రయోజనాల రక్షణే లక్ష్యం

**ఉత్తరాంధ్రలో విధ్వంసం, అక్రమ భూసేకరణలపై బొలిశెట్టి తీవ్ర విమర్శలు**



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ జనవరి 21 :** ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యావరణ విధ్వంసం, అక్రమ భూసేకరణలు ఆందోళనకర స్థాయికి చేరాయని జల బిరాదరి జాతీయ సంచాలకుడు, జనసేన పార్టీ పర్యావరణ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. నేడు నిర్వహించిన మీడియా సమావేశంలో సముద్ర కాలుష్యం నుంచి భూసేకరణల వరకు పలు అంశాలపై ఘాటుగా స్పందించారు.

సముద్ర కాలుష్యం అంతర్జాతీయ చట్టాల పరిధిలోకి

సముద్రాలకు అతీతంగా ఉన్న జీవ వైవిధ్య పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి రూపొందించిన అంతర్జాతీయ ఒప్పందంపై భారత్ సంతకం చేసిన నేపథ్యంలో తీరప్రాంత కాలుష్యం అంతర్జాతీయ చట్టాల పరిధిలోకి వచ్చిందన్నారు. విశాఖ వంటి తీర నగరాలు ఇందులో కీలక పాత్ర పోషించాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఫార్మా, పారిశ్రామిక వ్యర్థాలు సముద్రంలో కలవడం వల్ల మృత మండలాలు ఏర్పడి, సముద్ర కార్బన్ గ్రహణ శక్తి తగ్గి, ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదలకు కారణమవుతోందని తెలిపారు. దీని వల్ల మత్స్యకారుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందన్నారు.

ముడసర్లోవ రిజర్వాయర్‌కు తక్షణ రక్షణ అవసరం

1901 నాటి చారిత్రక ముడసర్లోవ రిజర్వాయర్ విస్తీర్ణం 836 ఎకరాలైతే, ప్రస్తుతం కేవలం 286 ఎకరాలు మాత్రమే రక్షణలో ఉండటం ప్రమాదకరమని చెప్పారు. అరిలోవ ప్రాంత మురుగునీరు రిజర్వాయర్‌లో కలవకుండా వెంటనే శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్యాచ్మెంట్ ప్రాంతాన్ని నిర్మాణ నిషేధ మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

నగర విస్తరణ ప్రజల ఆరోగ్యానికి భంగం

నగర విస్తరణ అంటే కేవలం భూభాగం పెంపు కాదని, ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాల నాణ్యతే ముఖ్యమని అన్నారు. కనీస మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపరచకుండా రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం గ్రామాలను విలీనం చేయడం తగదన్నారు. విస్తరణకు ముందు పారదర్శకంగా ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు.

పాయకరావుపేటలో అక్రమ బ్లాస్టింగ్‌పై ఆగ్రహం

పాయకరావుపేట నియోజకవర్గంలోని దుర్గానగర్ గ్రామంలో నివాసాలకు వంద మీటర్లలోపు అక్రమంగా బ్లాస్టింగ్ జరగడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని మండిపడ్డారు. తక్షణమే నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యత వహించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, సంబంధిత కాంట్రాక్టర్ లైసెన్సును రద్దు చేయాలని, ఇళ్లు దెబ్బతిన్న వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎస్.కోటలో జిందాల్ ప్రాజెక్టు భూసేకరణ చట్టవిరుద్ధం

ఎస్.కోట మండలంలో జిందాల్ ప్రాజెక్టు కోసం జరుగుతున్న భూసేకరణ చట్టాలకు విరుద్ధమని బొలిశెట్టి ఆరోపించారు. రైతులకు కేవలం రెండు లక్షల రూపాయల నగదు ఇచ్చి, మిగిలిన పరిహారాన్ని షేర్ల రూపంలో ఇవ్వడం చట్టబద్ధం కాదన్నారు. సామాజిక ప్రభావ అంచనా, గ్రామసభల సమ్మతి లేకుండా భూములు స్వాధీనం చేసుకోవడం కార్పొరేట్ భూ దందాతో సమానమని వ్యాఖ్యానించారు.

గుర్ల మండలంలో అక్రమ భూసేకరణపై స్టే ఇవ్వాలి

గుర్ల మండలంలో సూపర్ స్మెల్టర్స్ ప్లాంట్ కోసం ఎనభై ఒకటి వేల ఎనభై ఐదు ఎకరాల సారవంతమైన సాగుభూములను పారిశ్రామిక అవసరాలకు మళ్లించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే భూ కేటాయింపులపై నిలుపుదల విధించి పునర్విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

విశాఖ గ్రంథాలయానికి నిధులు విడుదల చేయాలి

గ్రేటర్ విశాఖ మున్సిపల్ పరిధిలోని గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన వంద కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. మూతపడిన చారిత్రక విశాఖ గ్రంథాలయాన్ని పునరుద్ధరించి భవిష్యత్ తరాలకు జ్ఞాన కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

మాజీ డీజీపీ ఆరోపణలపై బహిరంగ చర్చకు సవాల్

మాజీ డీజీపీ చేసిన వ్యక్తిగత ఆరోపణలను బొలిశెట్టి ఖండించారు. వైసీపీ పాలనలో మడ అడవుల పరిరక్షణ కోసం పోరాడిన చరిత్ర తనదేనని, అమరావతిలో పర్యావరణ పరిరక్షణ కోసమే పోరాడానని స్పష్టం చేశారు. దమ్ముంటే మీడియా సాక్షిగా బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

వ్యవస్థల నిర్వీర్యత, సమాజ నిర్లిప్తత వల్లే ఇటువంటి అక్రమాలు జరుగుతున్నాయని, ప్రజలు తమ ప్రాంతాన్ని రక్షించే నాయకులను ఎన్నుకోవాలని బొలిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు -పల్లా శ్రీనివాసరావు



**గాజువాక పెన్ పవర్, జనవరి 21**

కష్టాల్లో ఉన్న కార్యకర్తని ఆదుకోవడమే తెలుగుదేశం పార్టీ యొక్క లక్ష్యం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు.

గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గత ప్రభుత్వంలో జరిగిన ప్రజా వ్యతిరేక పోరాటంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు సత్కరించి అభినందించారు. గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటారని అన్నారు. ఎటువంటి లాభం కోసం కాకుండా ప్రజల కష్టాలనే తన కష్టాలుగా భావించే కార్యకర్తలకు ఈ గౌరవం దక్కుతుందని అన్నారు. పార్టీ కోసం స్వార్థాన్ని పక్కనపెట్టి పార్టీని ముందుండి నిలబెట్టే వాడే నిజమైన కార్యకర్త అని పల్లా శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు,లేళ్ళ కోటేశ్వరరావు, కాకి గోవింద రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, రాష్ట్ర డైరెక్టర్ మొలిపింటి రాజు.వార్డు అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ, కర్రి దసేంద్ర, బైపల్లి గాంధీ, నియోజకవర్గ నాయకులు తమిరె శివప్రసాదరావు,విల్లా రాంమోహన్, దొడ్డి సత్యారావు, అర్పివల్లి దీప్తి పల్లా రమణతదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కాఫీ సాగు విస్తరణకు సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలి

**జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ**




**పాడేరు, పెన్ పవర్,జనవరి 21:** జిల్లాలో కాఫీ సాగు విస్తరణ పెంచే విధంగా అధికారులు, క్షేత్ర సహాయ సిబ్బంది సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ వారు ఆదేశించారు. బుధవారం పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరం నందు కాఫీ బోర్డు అధికారులతో, సిబ్బంది తో జిల్లాలో లక్ష ఎకరాల్లో ముందస్తుగా కాఫీ పంట సాగు కొరకు చేపట్టవలసిన విధి విధానాల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాఫీ పంట దిగుబడులను పెంచుటకు, నాణ్యమైన కాఫీ పంట సాధించుటకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. భూసార పరీక్షలు నిర్వహించడం, సేంద్రియ పద్ధతుల్లో పంటను సాగు చేయడం, పంటకు తెగులు ఆశించకుండా ఆధునికమైన పద్ధతులను అవలంబించుట ద్వారా మంచి దిగుబడులను సాధించవచ్చు అన్నారు. కొత్తగా చేపట్టబోయే లక్ష ఎకరాల్లో కాఫీ పంట విస్తరణ కొరకు ప్రతి పంచాయతీ పరిధిలో మూడంచెల విధానం ద్వారా ముందస్తు ప్రక్రియలో 5 నుండి 10 ఎకరాల రైతులను గుర్తించి వారికి శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. అరకు కాఫీకి జిఐ ట్యాగ్ ఉన్నందున ప్రతి రైతు కాఫీ బోర్డు నందు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా, రైతులు పండించే పంటకు అంతర్జాతీయ మార్కెట్లో సరసమైన ధర లభిస్తుందన్నారు. అరుకు కాఫీకి యూరోపియన్ దేశాలలో మంచి మార్కెట్ ఉన్నందున వారు నిర్ణయించిన నియమ నిబంధనల మేరకు పంట సాగు చేపట్టినవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే కాలంలో రైతులకు, పంటకు జియో ట్యాగింగ్ అనుసంధానం ద్వారా మార్కెట్ ధర లభిస్తుందన్నారు. ఈ సీజన్ కు సంబంధించి సీడ్ అందుబాటులో ఉన్నందున సీడ్ పాయింట్లలో వాటిని తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి కాఫీ పంట సాగు కొరకు వచ్చే రాయితీలు, శిక్షణలను కాఫీ పంట రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ ఏపీఓ వెంకటేశ్వరులు, పాడేరు కాఫీ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ మురళీధర్, అసిస్టెంట్ డైరెక్టర్ బొంజుబాబు, సీనియర్ లైజనింగ్ ఆఫీసర్ రమేష్, లైజనింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ నూతన పీడీకి ఘన స్వాగతం

నగరాభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ఆశాభావం



**జీ వి ఎం సీ, పెన్ పవర్ జనవరి 21:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) నూతన పబ్లిక్ డైరెక్టర్ (పీడీ)గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. సరోజినీకి శుక్రవారం ఘన స్వాగతం లభించింది. ఆరిలోవ నైట్ షెల్టర్ మేనేజర్ వై. రమణ, కేర్‌టేకర్లు పక్కి శంకరరావు, బి. పరదేశమ్మలు కలిసి జీవీఎంసీ ఆర్టీసీ కాంప్లెక్స్‌లోని పీడీ ఛాంబర్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన పీడీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నగరాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో జీవీఎంసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా నిరాశ్రయుల సంరక్షణ, నైట్ షెల్టర్ల నిర్వహణలో మరింత పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ రంగంలో పీడీ ఎన్. సరోజినీ నాయకత్వంలో జీవీఎంసీ మరింత పురోగతి సాధిస్తుందనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు.

దీనికి స్పందించిన పీడీ ఎన్. సరోజినీ మాట్లాడుతూ, నగర ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రతి కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మేలు చేసే విధంగా అన్ని విభాగాలతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.

# విద్యార్థులు ప్రకృతి ఆధారంగా పండిన పంటలు ఆరగించాలి





- ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలి.
- మనం తినే తిండి మీద అవగాహన పెంచుకోవాలి
- ఏ ఒక్క అన్నం మెతుకు కూడా పడ వేయరాదు
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ

**విశాఖ పెన్ పవర్ జనవరి 21:**విద్యార్థులు ప్రకృతి ఆధారంగా పండిన పంటలు ఆరగించాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం పెందుర్తి మండలం పినగాడి వద్ద ఉన్న సంకల్ప కళా గ్రామంలో మారికవలసలో ఉన్న ఇంటెల్లి విద్యా సంస్థకు చెందిన విద్యార్థులకు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలని కోరారు. మనం తినే తిండి మీద అవగాహన పెంచు కోవాలన్నారు. అనేక రకాలుగా విషపూరితమైన ఆహార పదార్థాల మార్కెట్ లోనికి వస్తున్నాయని వాటి మీద అవగాహన కలిగి జీవించాలి అని కోరారు. ఏ ఒక్క అన్నం మెతుకు పడవేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి దగ్గర ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలి అని కోరారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి దగ్గర మిద్దె తోటల పెంచాలన్నారు. ప్రధానంగా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు జాతి మొక్కలు అధికంగా పెంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రకృతి పంటల రైతు ఆకుల చలపతి రావు కట్టె గానుగ ద్వారా నూనెలు ఉత్పత్తి చేయడం, ఆ నూనెలు వల్ల కలిగే లాభాలు వివరించారు. ప్రకృతి ఆధారంగా పండించే పంటలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. చెట్లు పెంచడం వల్ల కలిగే లాభాలు వివరించారు.

సంకల్ప కళా గ్రామం ప్రతినిధి జమీలియా మాట్లాడుతూ కొయ్య బొమ్మలు, వాటికి ప్రకృతి ఆధారంగా వేసే రంగులు వల్ల లాభాలు, ప్లాస్టిక్ బొమ్మలు వల్ల కలిగే అనారోగ్య సమస్యలు వివరించారు. రైతులు పండించిన దూది తో వస్త్రాలు నేయడం, ప్రకృతి ఆధారంగా రంగులు వేయడం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.

ఈ కార్యక్రమంలో యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ సంస్థ అనకాపల్లి హెచ్ ఆర్ డి ఐ కృష్ణ కుమారి, ఇంటెల్లి విద్యా సంస్థకు చెందిన టీచింగ్ ఫ్యాకల్టీ శిరీష, శ్రీలత, నాగమణి, సంధ్య, కిషోర్, అపర్ణలు పాల్గొని మాట్లాడారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు'
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## నాలుగు లక్షలతో కల్వర్ట్ పనులు...!

- పనులు ప్రారంభించిన వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 21:** మండలంలోని అడాకుల గ్రామంలో 4 లక్షల రూపాయలతో కల్వర్టు పనులు ప్రారంభించిన వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ. బుధవారం ఆడాకుల గ్రామంలో మండల పరిషత్ నిధులతో సుమారుగా నాలుగు లక్షల రూపాయల కల్వర్టు పనులను కొయ్యూరు వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తో కలసి పనులను ప్రారంభించారు. స్థానిక గ్రామప్రజలు ఈ కల్వర్టు పనులను ప్రారంభించి నందున హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కురుపల్లి అప్పారావు, గ్రామ పెద్దలు బాలేపల్లి వెంకటరమణ ,అప్పన గజ్జియ్యా దొర ,ముత్యాల లో వరాజు, విప్పల అప్పారావు ,ఎల్లంకి నాగేశ్వరరావు,బాల శంకర్రావు,కాపారపునూకరాజు,కూనిసెట్టిసత్తిబాబు ,అప్పల దాసు , పళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మురుగు కాలువల శానిటేషన్

- పనులు పర్యవేక్షించిన పంచాయతీ సెక్రటరీ అరుణ్ కుమార్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా దుర్గంధం వెదజల్లుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన మురుగు కాలువలను బుధవారం శుభ్రపరిచారు. పంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులతో మురుగు కాలువల శానిటేషన్ పనులు చేపట్టారు. ఈ పనులను పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ స్వయంగా పరిశీలిస్తూ, కార్మికులకు అవసరమైన సూచనలు అందించారు. దుర్గంధం వెదజల్లుతున్న మురుగు కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయడంతో పరిశుభ్రంగా మారాయి. మురుగు కాలువలను శుభ్రపరచడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అనకాపల్లి జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 21)** :అనకాపల్లి జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం బుధవారం యలమంచిలిలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా కర్రి బాస్కరరావు (బాబు) (నర్సీపట్నం), ఉపాధ్యక్షులుగా బొంగరాల సురేష్(చోడవరం), సత్యనారాయణ(పాయకరావుపేట), జీ.మధు(సబ్బవరం), కార్యదర్శిగా చిన్నమూర్తి(అనకాపల్లి), జాయింట్ సెక్రటరీగా ఎంఎస్ఎన్(నర్సీపట్నం) ట్రెజరర్ గా పి.రాజా(యలమంచిలి)తో పాటు గౌరవ అధ్యక్షులుగా రమేష్(అనకాపల్లి)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన బాబు మాట్లాడుతూ జిల్లాలో ఫొటో, వీడియో గ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ తరపున కృషి చేస్తామని వెల్లడించారు.

## జనసేన పార్టీ నుండి సూర్య చంద్ర ను సస్పెండ్ చేయాలి...



నాతవరం మండల జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు భైనం మురళి.......

**నాతవరం పెన్ పవర్ (జనవరి 21):** నర్సీపట్నం నియోజకవర్గ పాయింట్ ఆఫ్ ది కాంటాక్ట్ రాజాన వీర సూర్య చంద్ర తీరు పై అసహనం వ్యక్తం చేస్తున్నామని నాతవరం మండల జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు భైనం మురళి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నాతవరంలో గల కోటమ్మ తల్లి వనములో జనసేన పార్టీ మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భైనం మురళి మాట్లాడుతూ ఇటీవల తరచూ వివాదాల్లో తలదూర్చి వార్తల్లో నిలుస్తున్న రాజాన వీర సూర్య చంద్ర పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన అన్నారు.కొద్ది రోజులు ముందు నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మద్యం సేవించి పార్టీ ప్రతిష్టని భంగం కలిగించారని ఇప్పుడు ఒక మహిళలని రాజాన వీర సూర్య చంద్ర శారీరకంగా మరియు మానసికంగా ఇబ్బంది గుర్చేస్తున్నారని సదురు మహిళ నాతవరం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిసి పార్టీ తరుపున సూర్య చంద్ర చర్యలను ఖండిస్తూ ఆ మహిళకు జనసేన పార్టీ మద్దతు ఉంటుందని ఆయన తెలియజేశారు.తక్షణమే ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూర్యచంద్ర పై చర్యలు తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చెయ్యాలి ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వేగిశెట్టి శ్రీను,లంక సతీష్, బద్రి,అశోక్,చినరాజు,నాతవరం జనసేన మహిళా అధ్యక్షురాలు కొరుప్రోలు సత్య,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి...!

రైతులకు పశు వైద్యాధికారి రాజేష్ పిలుపు

**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 21:**రాష్ట్ర ప్రభుత్వము, పశుసంవర్ధక శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఉచిత పశు ఆరోగ్య శిభిరాలు" సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి రాజేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పెద మాకవరం పంచాయతీలో పశు వైద్యాధికారులు డాక్టర్ కే రాజేష్ కుమార్, డాక్టర్ ప్రసన్న కుమార్ వారి ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ...ఈనెల 31 వరకు జరిగే ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీలలో పశువులకు వ్యాధి నిర్ధారణ చేసి తగిన మందులు అందించబడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీలోని 98 పశువులకు వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించారు. 20 పశువులకు చూలు తనిఖీలు నిర్వహించి, చూలు కట్టని పశువుల్లో వ్యాధిని గుర్తించి మందులను అందించారు.అలాగే 128 పెద్ద పశువులకు, 45 దూడలకు, 260 జీవాలకు నట్టల నివారణ మందులు అందించి, 183 కోళ్లకు టీకాలు వేశారు. అనంతరం రైతులు మరియు గ్రామ పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ కే రాజేష్ కుమార్ మాట్లాడుతూ...పశు పోషణ మరియు శాస్త్రీయ యాజమాన్యంలోని మెలకువలు గురించి రైతులకు వివరించారు. డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం 85% సబ్సిడీ తో పశు భీమా పథకం అమలులో ఉందని రైతులు తమ పశువులకు భీమా ( ఇన్సూరెన్స్) చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఈ పథకంలో నాటు జాతి ఆవులు, గేదెలకు మరణించిన తర్వాత 15 వేల రూపాయల వరకు భీమా వర్తిస్తుందని అందుకుగాను రైతు కేవలం 144 రూపాయలు చెల్లిస్తే చాలు అన్నారు. అలాగే మేలు జాతి ఆవులు, గేదెలకు 30 వేల రూపాయల



భీమాకు గాను 288 రూపాయలు వరకు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు, గరిష్టంగా ఒక రైతు 10 ఆవులు లేదా గేదెలు, 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందుల వరకు భీమా చేయించుకోవచ్చు అని తెలిపారు . ఈ భీమా మూడు సంవత్సరాల వరకు వర్తిస్తుందని ఈ మూడు సంవత్సరాల కాలంలో పశువు మరణించినట్లయితే భీమా తాలూకా అమౌంట్ నేరుగా రైతు ఖాతాలోకి జమ చేయబడుతుందని తెలిపారు. అలాగే గొర్రెలు మేకలలో 27 రూపాయలు చెల్లిస్తే అవి మరణించిన అనంతరం ఒక్కో మేక లేదా గొర్రె కు 6000 రూపాయలు చొప్పున బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సెగ్గె నూకాలమ్మ, వైస్ సర్పంచ్ సాతా మనోహర్, పెస కమిటీ సభ్యులు జర్రా సురేష్, జె వి ఓ ఆశా జ్యోతి, వి ఏ శ్రీనివాస్, గ్రామ పెద్దలు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు

## కేకే లైన్ లేకుండా విశాఖ రైల్వే డివిజన్‌కు ఒప్పుకోం: కేకే రాజు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 21 :**కీలకమైన కొత్తవలసకిరండూల్ రైల్వే లైన్ (కేకే లైన్)ను విశాఖ రైల్వే డివిజన్‌లో కొనసాగిం చాల్సిందేనని, ఉత్తరాంధ్రకు నష్టం జరిగితే చూ స్తూ ఊరుకోమని విశాఖ జిల్లా వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేకే రాజు స్పష్టం చేశారు. ఈ అంశంపై త్వరలోనే వైయస్సార్సీపీ ఆధ్వ ర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని ఆయన ప్రకటించారు.విశాఖ జిల్లా వైయస్సా ర్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కేకే రాజు, రైల్వే బోర్డు నిర్ణయాలతో ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధిక ఆదాయం ఇచ్చే కేకే లైన్‌ను విశాఖ డివిజన్ పరిధి నుంచి తొలగించి ఒడిశాలోని రాయగడ డివిజన్‌కు కట్టబెట్టడం వల్ల విశాఖ డివిజన్ స్వయం స మృద్ధి దెబ్బతింటుందని ఆయన అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ఎంపీలు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.విశాఖ అభివృద్ధి చెందితే అమరావతి రియల్ ఎస్టేట్‌కి నష్టం జరుగుతుం దనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధిని నిర్వీర్యం చేస్తోందని కేకే రాజు ఆరోపించారు. అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను విడతల వారీగా ప్రైవేటుపరం చేయడం, విశాఖ మెట్రో ప్రాజెక్టును పక్కన పెట్టడం, కీలక రైల్వే ప్రాజెక్టులపై ఉదాసీనంగా వ్యవహరించడం జరుగుతోందన్నారు. వైయస్సా ర్సీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్‌కు కేంద్రం ఆమోదం తెలిపిందని, 2024 ఫిబ్రవరి 28న ఉత్తర్వులు కూడా జారీయ్యాయని గుర్తు చేశా రు. అప్పట్లో వాల్తేర్ రైల్వే డివిజన్‌ను కొనసాగి స్తూ విశాఖ కేంద్రంగా జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చి న తరువాత అత్యధిక రాబడినిచ్చే కేకే లైన్‌తో పాటు పలాసఇచ్ఛాపురం వంటి సెక్షన్లను విశాఖ డివిజన్ నుంచి తొలగించారని అన్నారు.

ఈ విభజన విధానం వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీరని నష్టం జరుగుతుందని, రాష్ట్రం నుంచి ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఈ అన్యాయాన్ని అడ్డుకోలేకపోయారని కేకే రాజు మండిపడ్డారు. ఢిల్లీలో చక్రం తిప్పుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం చంద్రబాబు, ఉత్తరాంధ్ర ప్రయోజనాల విషయంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.కేకే లైన్‌తో కూడిన విశాఖ రైల్వే డివిజన్ కోసం వైయస్సా ర్సీపీ గతంలోనే అలుపెరగని పోరాటాలు చేసిం దని, ఇప్పుడు కూడా అదే విధంగా ఉద్యమ కార్యాచరణతో ముందుకు వెళ్తామని కేకే రాజు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే కూటమి నేతలు కూడా వైయ స్సార్సీపీతో కలిసి ఈ పోరాటంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## సికిల్ సెల్ ఎనీమియా పోస్టర్ ఆవిష్కరించిన దొన్నుదొర.



**అరకులోయ పెన్ పవర్ 21** :అరకులోయ మండల కేంద్రం మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం సికిల్ సెల్ ఎనీమియా గోడపత్రికను అరకు టీడీపీ ఇంచార్జ్ దొన్నుదొర ఆవిష్కరించారు.జనవరి 24న జరిగే సికిల్ సెల్ ఎనీమియా అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొంటారని టీడీపీ శ్రేణులు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అరకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొరను ఆహ్వానించిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ బృందం దొన్నుదొర చేతుల మీదగా పోస్టర్ ఆవిష్కరణ చేశారన్నారు. సికిల్ సెల్ ఎనీమియా గూర్చి అందరూ అవగాహన చేసుకోవాలనీ,కూటమి ప్రభుత్వం చొరవతో నేడు అరకు ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని, రక్తహీనత ఉన్న వారికి బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉంటుందనీ దొన్నుదొర తెలిపారు.గిరిజన ప్రాంతంలో అధికంగా సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారనీ. అవగాహన పరచడం ఎంతో అవసరమనీ,అందరూ తేది.24.జనవరి.2026 తేదీన అరకు ప్రభుత్వ మహిళా కళాశాలలో జరిగే సికిల్ సెల్ ఎనీమియా అవగాహన సదస్సులో పాలుపంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వంతల వెంకటరావు అరకు నియోజకవర్గ అధికార ప్రతినిధి గేన్ను బాలుదొర,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

పిఐటి ఎన్డిపిఎస్ చట్టం క్రింద వ్యక్తి అరెస్టు



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 21) :**గంజాయి రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఒక ప్రక్క యువత గంజాయి వైపు ఆకర్షితులు కాకుండా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తూనే, మరోప్రక్క గంజాయి రవాణాకు పాల్పడే వారిపైనా, వారికి సహకరించే వారిపైన కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గబ్బాడకు చెందిన మాకిరెడ్డి రాజశేఖర్ పై పిఐటి ఎన్డిపిఎస్ చట్టాన్ని ప్రయోగించారు. ఇప్పటికే మూడుసార్లు గంజాయి కేసులలో అరెస్ట్ అవ్వడమే కాకుండా, అదే పంథాను కొనసాగిస్తూ, సమాజానికి హానికరంగా మారడంతో అనకాపల్లి జిల్లా ఎస్పి తుహిన్స్ సిన్హా ఆదేశాల మేరకు నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో రూరల్ సీఐ రేవతమ్మ కేసు నమోదు చేశారు. సిఐ రేవతమ్మ కేసు నమోదు చేయడమే కాకుండా ఎస్సై రాజారావు మరియు సిబ్బంది సహకారంతో నిందితుడు రాజశేఖర్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. జిల్లాలో గంజాయి వ్యాపారం చేసినా, రవాణాకు సహకరించినా, నిందితులకు మధ్యవర్తిత్వం చేసినా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. అదేవిధంగా గంజాయి రవాణాకు పాల్పడే వారిని గుర్తించడం జరుగుతుందని, వారిపై పిఐటి ఎన్ డి పి ఎస్ చట్టాన్ని ప్రయోగించి, వారి ఆస్తులను జప్తులు చేయడం జరుగుతుందన్నారు. గంజాయి రవాణాకు సంబంధించి అందరి పైనా నిఘా ఉందని, అక్రమాలకు పాల్పడితే అరెస్టులు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# ఊభపాలం గ్రామంలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన

★ గర్భిణీలకు సీమంతం-చిన్నారులకు టీకాలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 21**: గూడెం కొత్త వీధి పీహెచ్‌సీ, రింతాడ1 సచివాలయం పరిధిలోని ఉబా పొలం గ్రామంలో సోమవారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు అవసరమైన టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రి పాలను తాగించాల్సిన అవసరాన్ని వివరించారు. ముర్రి పాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు అలర్జీల ప్రమాదాన్ని తగ్గిస్తాయని, సరైన పోషకాహారం అందించి సులభంగా జీర్ణమై ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు.అలాగే తల్లి పాల ద్వారా తల్లిబిడ్డల మధ్య బంధం బలపడుతుందని, తల్లుల్లో అండాశయ మరియు రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని పేర్కొన్నారు. గర్భధారణ తర్వాత శరీరం పునరుద్ధరణకు తల్లి పాలు సహకరిస్తాయని, ప్రసవం అనంతరం త్వరగా కోలుకోవడంతో పాటు బరువు తగ్గేందుకు కూడా దోహదపడుతుందని వివరించారు.ప్రతి గర్భవతి తప్పనిసరిగా ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని, కాన్పుకు 10 రోజుల ముందుగానే బర్త్ హోంలో చేరాలని సూచించారు. అలాగే పిల్లలకు సకాలంలో అన్ని టీకాలు వేయించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్వైజర్ మోహిని, రింతాడ1 సచివాలయం మహిళా పోలీసు శాంతి, ఎంఎల్‌హెచ్‌పి నిర్మల, హెల్త్ అసిస్టెంట్ ఎం. సత్యనారాయణ, ఏఎన్ఎం యోగిత, జీఎస్ ఏఎన్ఎం పద్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

★ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ అమిత్ సింగ్లా



**పాడేరు, పెన్ పవర్, జనవరి 21:** ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలని సెంట్రల్ నోడల్ ఆఫీసర్ (గ్రావీణణఖ్) శ్రీ అమిత్ సింగ్లా ఆకాంక్షించారు. బుధవారం ఆయన లంబసింగి, తాజంగి, రాజుపాకల ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులను, సాగు క్షేత్రాలను పరిశీలించారు.
ముందుగా లంబసింగిలో పర్యటించిన ఆయన, అక్కడ సాగవుతున్న స్ట్రాబెర్రీ తోటలను సందర్శించారు. వీటితో పాటు ఆధునిక పద్ధతుల్లో పండిస్తున్న జుకినీ , బ్రొకోలి మరియు ఫ్లోరికల్చర్ (పూల తోటలను) పరిశీలించారు. పంట పెట్టుబడి, మార్కెటింగ్ సౌకర్యాలు, రైతులకు వస్తున్న దిగుబడి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం తాజంగి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ రబీ సీజన్‌లో నూతనంగా 700 ఎకరాల్లో సాగు చేపట్టిన వేరుశనగ ప్లాట్లను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రైతులకు మినుము మరియు వేరుశనగ విత్తనాలు, సైకిల్ వీడర్స్, వేప నూనెను పంపిణీ చేశారు.
రాజుపాకలలోని "లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ గ్రూప్" ను సందర్శించిన అమిత్ సింగ్లా, అక్కడ ఏర్పాటు చేసిన సోలార్ డ్రైయర్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లను పరిశీలించారు. ఐటీడీఏ , హార్టికల్చర్ శాఖల సబ్సిడీతో నడుస్తున్న చెక్కీలు, పచ్చళ్ళు, చిప్స్ తయారీ కేంద్రాలను ఆయన అభినందించారు. గిరిజన ఉత్పత్తులకు సరైన వేదిక కల్పించడం ద్వారా రైతులకు మంచి లాభాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు.
రైతుల పురోగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం రైతులకు అండగా ఉంటూ వారిని ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన విశాఖపట్నంకు తిరుగు ప్రయాణమయ్యారు.
ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశు వర్ధక శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లాకు సంబంధించిన వ్యవసాయ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడమే పీజీఆర్ఎస్ ప్రధాన లక్ష్యం





★ పాచిపెంటలో ప్రత్యేక పి.జి.ఆర్.ఎస్ నిర్వహించిన జిల్లా కలెక్టర్
★ 134 మంది అర్జీదారుల నుంచి వినతుల స్వీకరణ

**పాచిపెంట, జనవరి 21 స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్...:** ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించడమే పీజీఆర్ఎస్ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్ హితవు పలికారు. బుధవారం పాచిపెంట ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక పి.జి.ఆర్.ఎస్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా 134 మంది అర్జీదారులు తమ వినతులను అందజేయగా, జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలితో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్ ద్వారా వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని, కేవలం నివేదికల కోసం కాకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలని, గడువు దాటిన అర్జీలు ఉండకూడదని హెచ్చరించారు. భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయి అధికారులు మరియు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, మండల తహశీల్దార్, ఎంపీడీఓ, ఇతర శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేయాలి .

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి: కూడ రాధాకృష్ణ డిమాండ్.



**పాడేరు, పెన్ పవర్,జనవరి 21:** అల్లూరి జిల్లాలో కేజీబీవీ ఔట్సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్, పోస్టులు పారిదర్శకంగా భర్తీ చేయాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేజీబీవీ ల నందు ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు, ఏ నేమ్, అటెండర్, నైట్, డే వాచ్మెన్, స్వీపర్ పోస్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విధితమే, అర్హులైన నిరుద్యోగులతోనే పోస్టులు భర్తీ చేయాలని, నిరుద్యోగ యువత కష్టపడి చదివి మంచి మార్కులతో పాసైనప్పటికీ, డబ్బులు లేకపోవడంతో, ఉద్యోగాలు సంపాదించ లేకపోతున్నారని, అదే పారదర్శకంగా కేజీబీవీ పోస్టులు రిక్రూట్మెంట్ జరిగితే,అర్హులైన నిరుద్యోగులతో పోస్టులు భర్తీ జరుగుతుందని, గతంలో ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ విషయంలో అనేక అవకతవకలు జరిగిందని, మా దగ్గర కొంతమంది నిరుద్యోగులు రావడంతో అనేక ఫిర్యాదులు, ఉద్యమాలతో కొన్ని పోస్టుల ఆపగలుగామని, వారు గుర్తు చేశారు. మరియు పాడేరు ప్రభుత్వం మెడికల్ కళాశాలలో సెక్యూరిటీ స్వీపర్ పోస్టులకు లక్షలాది రూపాయలు వసూలు చేసి పోస్టులు నియమించారని అనేక పత్రికల్లో కథనాలు వచ్చిన వాటిపై కనీస విచారణ చేయలేదని వారన్నారు. కేజీబీవీ లో గతంలో రిక్రూట్మెంట్ జరిగినప్పుడు కూడా అవకతవకలు జరిగిందని ఈ విషయం జిల్లా స్థాయి అధికారులకు తెలిసినప్పటికీ స్పందించలేదు కేజీబీవీ పోస్టులు ఆదివాసి నిరుద్యోగులతో పారదర్శకంగా రిక్రూట్మెంట్ చేయాలని లేనిపక్షం లో ఉద్యమం తప్పదని వారు అన్నారు.

# మాజీ సర్పంచ్ జనం మూల్య సేవలు మరువలేనిది,జనం మూల్య కుటుంబాన్నికి ఆర్థిక సహాయం అందించిన:రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు , పెన్ పవర్ జనవరి 21:**ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు పంచాయతీ మాజీ సర్పంచ్ జనం మూల్య సంస్మరణ దినం సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని జనం మూల్య చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి జనం మూల్య కుటంబాన్ని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆర్థిక సహాయం చేసిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి స్వర్గీయ జనం మూల్య గారు అందించిన సేవలను మరువలేనిదని పార్టీ కోసం గ్రామ ప్రజల కోసం ఆయన నిరంతరం తపించే వారిని చెప్పారు. గ్రామ అభివృద్ధి తన ధ్యేయంగా ఎప్పుడూ ఆలోచించే వాడని మాజీ సర్పంచ్ జనం మూల్య కోల్పోవడం పార్టీకి తీరని లోటని చెప్పారు. అవసరం కుటుంబ సభ్యులకి ఎంత ఉంటుందో పార్టీ కి కూడా అంతే ఉంటుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు అలాగే టీడీపీ నాయకుడు సుభాష్ కుటుంబాన్ని పరామర్శించి తక్షణమే సుభాష్ భార్యకీ ఇల్లు మంజూరు చేయాలని ఫోన్ ద్వారా మండల హౌసింగ్ సిబ్బందితో మాట్లాడటం జరిగింది ధైర్యంగా ఉండాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో అరకు అసెంబ్లీ ఇంచార్జి సియ్యారి దొన్నుదొరా,మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీలు సాగర సుబ్బారావు, అడికటియ తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి జగత్ రాయ్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డంగి రామమూర్తి, దారేల సర్పంచ్ పాండు, రంగస్వామి, వనభసింగి సర్పంచ్ లక్ష్మణ్, కిలగడ సర్పంచ్ కోడా శివ శంకర్, అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శాస్త్రి బాబు, మాజీ మండల అధ్యక్షులు నీల కంఠం పాత్రో, క్లస్టర్ ఇంచార్జ్ రామారావు, చిన్ని బాబు సీనియర్ నాయకులు త్రినాథ్,తిరుపతి రావు లైచోన్, ప్రకాష్, మండల ట్రెజరీ వంతల జగదీష్, క్లస్టర్ ఇంచార్జ్ కామరాజు, క్లస్టర్ ఇంచార్జ్ కొర్ర నాగరాజు, రఘుపతి పడాల్ గంగాధర్, లోక్కిరం, లైకోన్ అల్లంగి సింహాచలం, జనం సోదోనో, గొల్లోరి రఘునాథ్, సుబ్రమణ్యం, మడగడ మాజీ సూపర్ ఎంపీటీసీ వంతల వెంకటరావు ఎచీూఖీ అరకు నియోజకవర్గ అధ్యక్షులు పెట్టేలి బాలుదొర పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యతకు ఉల్లాస్ కార్యక్రమం కీలకం...



**నిరక్షరాశులకు చదువు నేర్పడం,రాయడమే ఉల్లాస్ ప్రధాన లక్ష్యం...**

**తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ...**

**నాతవరం పెన్ పవర్ (జనవరి 21):** సంపూర్ణ అక్షరాస్యత సాధించడంలో ఉల్లాస్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు.బుధవారం మండల కేంద్రమైన నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో ఏపీఓ దాసరి కొండాజీ ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజనులకు విద్య అందించనున్న వలంటీర్లకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తాండవ ఛైర్మన్ కరక సత్యనారాయణతో పాటు ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై వలంటీర్లకు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా కరక సత్యనారాయణ మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులకు చదువు, రాయడం నేర్పడమే ఉల్లాస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామ స్థాయిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వలంటీర్లు అంకితభావంతో బోధన చేయాలని ఆయన కోరారు.అక్షరాస్యత పెరగడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజం కూడా ముందుకు సాగుతుందన్నారు. ఏపీవో దాసరి కొండాజీ మాట్లాడుతూ నాతవరం మండలంలో 150 మంది వలంటీర్ల ద్వారా సుమారు 1500 మంది వయోజన పురుషులకు అక్షరాస్యత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.చదువు నేర్పడమే కాకుండా సైబర్ నేరాలు,ఆర్థిక మోసాలు,డిజిటల్ లావాదేవీలపై అవగాహన కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాధిక, అనకాపల్లి రైతు సంఘం ఉపాధ్యక్షులు ఇటంశెట్టి సీతారాం, వెదురు పల్లి విఆర్పి పారుపల్లి చినబాబు,టెక్నికల్ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లు,వలంటీర్లు పాల్గొన్నారు.

# ఆర్కే బీచ్‌లో లీగల్ మెట్రాలజీ శాఖ ఆకస్మిక తనిఖీలు

ధరల మోసాలపై 6 కేసులు నమోదు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 21 :**వరుసగా వస్తున్న వినియోగదారుల ఫిర్యాదుల నేపథ్యంలో విశాఖ సిటీ లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు =ఖ బీచ్ ప్రాంతంలో ఆకస్మిక తని ఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ యం. దామోదర నా యుడు బుధవారం సాయంత్రం చేపట్టారు.
తనిఖీల సందర్భంగా ముద్రించిన ధరల కంటే అధికంగా విక్రయాలు చేయడం, అలాగే ప్యాకె జీలపై ఉన్న ముద్రిత ధరలను చెరిపివేసి ఇష్టానుసార ధరలకు విక్రయిస్తున్న వ్యాపా రులపై అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన వ్యా పారులపై మొత్తం 6 కేసులు నమోదు చేశారు.
ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ యం. దామోదర నాయుడు మాట్లాడుతూ, ఇకపై ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వ్యాపారులను హెచ్చరించారు. అలాగే అక్కడ ఉన్న వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ, తూనికలుకొలతల్లో మోసాలు గానీ, ముద్రిం చిన ధరల కంటే అధికంగా విక్రయాలు జరుగు తున్నాయని గమనించినా వెంటనే లీగల్ మె ట్రాలజీ శాఖకు ఫిర్యాదు చేయాలని కోరారు.
వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి...!

★ కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు విద్యార్థులకు హితబోధ



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 21**: ప్రస్తుతం సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని కొయ్యూరు గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమై సైబర్ నేరాల గురించి వివరించారు. అలాగే విద్యార్థులకు
ఆత్మ నియంత్రణ, మొబైల్ ఫోన్లను అధికంగా, అలాగే అనవసరంగా వినియోగించడం వల్ల కలిగే దుష్పరిణామాలు, వృత్తి మార్గదర్శకత్వం, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన, అలాగే పాఠశాల స్థాయిలో క్రీడల ప్రాముఖ్యత గురించి వివరించారు.
అదనంగా, పాఠశాల సిబ్బందికి రోడ్డు భద్రతా నియమాలు, మహిళలపై జరిగే నేరాల నివారణ అంశాలపై అవగాహన కల్పించారు.
ఈ అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులు, సిబ్బంది సానుకూలంగా స్వీకరించారని, సురక్షితమైన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి భారీ పెట్టుబడులే కూటమి ప్రభుత్వ లక్ష్యం



★ వైసీపీ విమర్శలు నిరాధారం
★ వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 21:**వైసీపీ పాలనలో పదేళ్లు వెనక్కి వెళ్లిన ఆంధ్రప్రదే శ్ను తిరిగి పూర్వ వైభవానికి తీసుకువచ్చేందు కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి భారీ ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడు లు తరలివస్తున్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలకు పాల్పడు తున్నారని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశా రు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐటీ మంత్రిగా ఉన్న గుడివాడ అమర్నాథ్ రాష్ట్రానికి ఎన్ని ఐటీ సంస్థలు, ఎన్ని పరిశ్రమలు తీసుకువచ్చారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అలా గే గత వైసీపీ ప్రభుత్వం దావోస్ పర్యటనల ద్వా రా రాష్ట్రానికి ఎంత పెట్టుబడి తీసుకువచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. విశాఖ పట్నానికి గూగుల్ డేటా సెంటర్ తీసుకువచ్చిన ఘనత పూర్తిగా కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. డేటా సెంటర్‌తో పాటు అనేక ప్రముఖ ఐటీ సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం వెనుక ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుపై పరిశ్రమలకు ఉన్న నమ్మకమే కారణమని తెలిపారు. వైసీపీ పాలనలో పెట్టుబడులు సున్నాగా మారాయని, ఉన్న పరిశ్రమలను కూడా రాష్ట్రం నుంచి తరి మివేసిన బాధ్యత అదే ప్రభుత్వానిదని ప్రణవ్ గోపాల్ గారు ఆరోపించారు. ప్రస్తుతం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దావోస్‌లో పర్యటిస్తూ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువస్తున్నారని, 2029 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం గా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పా రు. దావోస్‌లో మైనస్ డిగ్రీల చలి ఉంటుందం టూ గతంలో గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, అవి మరిచిపోయినా గూగుల్‌లో చూస్తే నిజాలు తెలుస్తాయని ఎద్దేవా చేశారు. రాజకీయ విమర్శలు మానేసి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని చూడాలని వైసీపీ నేతలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ గారిని విమర్శించే స్థాయి వైసీపీ నేతలకు లేదని పేర్కొంటూ, అభివృద్ధి, పెట్టుబడుల అం శాల్లో వైసీపీ నాయకుల వ్యాఖ్యలు హాస్యాస్ప దంగా ఉన్నాయని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ అన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అందచేత



**గాజువాక : పెన్ పవర్, జనవరి 21:**జీవీఎంసీ 73వ వార్డు పరిధి కొత్త కర్ణవాణి పాలెంలో నివాసముంటున్న కరణం దుర్గమ్మ అనే మహిళా గత కొంత కాలంగా హృదరోగం బాధపడుతూ చికత్స పొందుతున్నారు వారికీ గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ రావు చేతుల మీదుగా సీఎం సహాయానిది చెక్కును గాజువాక పార్టీ కార్యాలయంలో అందచేశారు. ఆరోగ్య ఇబ్బందుల్లో ఉన్నవారికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటాదని శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం సామానవ్యకర్త ప్రసాదుల శ్రీనివాస్ వార్డు క్లస్టర్ ఇంచార్జీ బలగ బాలు నాయుడు, కూరాందాస్ కృష్ణ , పంపన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక,వ్యవసాయ,పర్యాటక అభివృద్ధికి శాఖల వారీగా డిపిఆర్ లు సిద్ధం చేయాలి

★ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు, పెన్ పవర్,జనవరి 21:** జిల్లా సమగ్ర అభివృద్ధికి శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయాలనీ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంజూరు అయిన పరిశ్రమలకు అనుమతులు జారీ చేయాలని, వివిధ శాఖల సమన్వయంతో పరిశ్రమల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన అనుబంధ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాయితీలను కల్పించి ప్రోత్సహించాలన్నారు . పాడేరు, అరకు, చింతపల్లి, రంపచోడవరం, చింతూరు ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పర్యాటకాభివృద్ధికి అవసరమైన పర్యాటక ప్రాజెక్ట్ లకు కమ్యూనిటీ సంబంధ అభివృద్ధిలో భూ సేకరణలు చేపట్టి ముందుకు తీసుకు వెళ్ళుటకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ వారిని ఆదేశించారు. పర్యటకంగా ఎక్కువగా సందర్శకులు వచ్చే ప్రాంతం కాబట్టి వారికి అసౌకర్యం కలగకుండా రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలను అరకు నుండి చింతపల్లి లో కలిసే చీఎ516జు రోడ్లతో కనెక్టివిటీ చేసి అనుసందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా పర్యటక శాఖ అధికారి , వివిధ మండలాలనుంచి వచ్చిన జీసీసీ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీలో యువ నాయకత్వం వెలుగు




జిల్లా సమావేశంలో ప్రదీప్ నాయుడుసిరమ్మ సందడి



**బిమిలి, పెన్ పవర్, జనవరి 21:**నగరంలోని పూల్‌బాగ్ రోడ్డులో ఉన్న జగన్నాథ్ ఫంక్షన్ హాల్ బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశంతో ఉత్సాహం గా మారింది. ఈ సమావేశంలో ఉమ్మడి విజయ నగరం జిల్లా పరిషత్ చైర్మన్, పార్టీ జిల్లా అధ్య క్షులు మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుటుంబ సభ్యుల చురుకైన భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది. సమావేశానికి హాజరైన నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు, చిన్న శ్రీను సోల్జ ర్స్' అధ్యక్షురాలు సిరమ్మ దంపతులు తొలుత దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకు లు, కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ ఆత్మీ య సంభాషణలతో సమావేశ వాతావరణాన్ని ఉత్సాహపరిచారు. చిన్న శ్రీను అల్లుడు, కుమార్తె పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటుండటం పై కార్యకర్తల్లో నూతనోత్తేజం కనిపించింది. యువతను సమన్వయం చేస్తూ పార్టీ బలోపే తానికి వారు తీసుకుంటున్న ముందడుగులు సమావేశంలో చర్చనీయాంశంగా మారాయి. వారి హాజరు సమావేశ ప్రాంగణంలో ఉత్సా హాన్ని రెట్టింపు చేసింది. వచ్చే ఎన్నికలను దృష్టి లో ఉంచుకుని పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేసే ఈ కీలక సమావేశంలో ప్రదీప్ నాయు డు,సిరమ్మల భాగస్వామ్యం, వైఎస్ఆర్‌సీపీ భవిష్యత్ కార్యాచరణలో యువత కీలక పాత్ర ను స్పష్టంగా చాటిచెప్పిందని నేతలు అభిప్రా యపడ్డారు.

## చినదొడ్డిగల్లు గ్రామంలో అక్రమ మద్యం గుట్టు రట్టు

161 మద్యం, బీరు సీసాల స్వాధీనం ఒకరి అరెస్ట్



**అనకాపల్లి, నక్కపల్లి, పెన్ పవర్, జనవరి 21 :**
స్థానిక అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న గుట్టును నక్కపల్లి పోలీసులు బుధవారం ఉదయం భగ్నం చేశారు. ముందస్తు సమాచారం మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళి పర్యవేక్షణలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి భారీగా మద్యం, బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు.
నక్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు, ఎస్సై మల్లేశ్వరరావు నాయకత్వంలో చినదొడ్డిగల్లు గ్రామంలోని ఒక పాన్ షాపుపై తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయానికి సిద్ధంగా ఉంచిన 161 మద్యం మరియు బీరు సీసాలు బయటపడ్డాయి. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు.
ఈ అక్రమ మద్యం నిల్వలకు సంబంధించి అదే గ్రామానికి చెందిన కె. రామకృష్ణ (40) అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు అతడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళి మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా మద్యం విక్రయించినా లేదా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మద్యం వల్ల సమాజంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అక్రమ మద్యం నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఇటువంటి దాడులు మరింత ఉధృతం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

## నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.



.భద్రగిరి 50 పడకల ఆసుపత్రి పనుల పరిశీలించిన ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం జనవరి 21 పెన్ పవర్.** మండల కేంద్రం భద్రగిరిలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను బుధవారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ. మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లు ఆదేశించారు. మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆసుపత్రి ప్రారంభంతో స్థానిక ప్రజలకు వైద్య సదుపాయాలు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## అరటి చెట్ల వీధిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

పనులు ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ ఈశ్వరి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయితీలోని అరటి చెట్ల వీధి గుడప మెట్ట గ్రామంలో పంచాయితీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుదవారం శ్రీకారం చుట్టారు. స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఎంపీటీసీ కిల్లో ఈశ్వరి కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకల సమస్యలు తొలగి సౌకర్యం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, వార్డు సభ్యుడు లక్ష్మణరావు, వంచుల పంచాయితీ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పాంగి శ్రీను, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం పోలీస్ స్టేషన్‌కు కుర్చీలు, టేబుల్ అందించిన శ్రీ చైతన్య కాలేజెస్



**బిమిలి, పెన్ పవర్ జనవరి 21 :**ఆనందపురం పోలీస్ స్టేషన్‌కు సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా శ్రీ చైతన్య కాలేజెస్ విలువైన సహకారం అందించింది. ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కె.వి. రమణ పది కుర్చీలు, ఫిర్యాదిదారులు తమ వివరాలు నమోదు చేసు కునేందుకు ఉపయోగపడే ఒక ఐరన్ టేబుల్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన కార్యక్రమంలో సీఐ సిహెచ్ వాసు నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కె.వి. రమణ, ఏవో శ్రీనివాస్, ఏవో నారాయణ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌కు అవసరమైన మౌలిక సదుపా యాలను సమకూర్చిన శ్రీ చైతన్య కాలేజెస్ యాజమాన్యాన్ని సీఐ సిహెచ్ వాసు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి సామా జిక బాధ్యత కార్యక్రమాలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

## తాండవ నల్లగొండమ్మ తల్లి అమ్మవారి గిరి ప్రదక్షిణ కు ఏర్పాట్లు .......

ఆలయ కమిటీ సభ్యులు......



**నాతవరం,పెన్ పవర్ (జనవరి 21):** మండలంలో గల తాండవ జలాశయ దిగు భాగాన ఉన్న శ్రీశ్రీశ్రీ నల్ల కొండమ్మ అమ్మవారి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఫిబ్రవరి ఒకటవ తేదీ మాఘ పౌర్ణమి రోజున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తాండవ జలాశయ ఆయకట్టు రైతుల ఆరాధ్య దైవం మాధవనగరం గ్రామ ఇలావేల్పు ఐన శ్రీశ్రీశ్రీ నల్లగొండ అమ్మవారి గిరి ప్రదక్షిణ ప్రతి ఏడాది మాఘ పౌర్ణమి రోజున నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా ఈ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గిరి ప్రదక్షిణ లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ కోరారు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి పడిపోయిన కోహ్లీ... నెంబర్ వన్ ఎవరంటే...!

- ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకులు విడుదల
- అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్
- భారత్‌తో సిరీస్‌లో మిచెల్ అద్భుత ప్రదర్శన
- మూడు వన్డేల సిరీస్‌లో 352 పరుగులతో సత్తా చాటిన కివీస్ ఆల్ రౌండర్
- మిచెల్ ఖాతాలో 845 పాయింట్లు, కోహ్లీ ఖాతాలో 795 పాయింట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ డారిల్ మిచెల్ అద్భుత ప్రదర్శనతో అతడిని వెనక్కి నెట్టి నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఈ మార్పు చోటుచేసుకుంది.

ఇటీవల భారత్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో డారిల్ మిచెల్ అసాధారణ ఫామ్‌తో చెలరేగాడు. ఈ సిరీస్‌లో ఏకంగా 352 పరుగులు సాధించాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిర్ణయాత్మక మూడో వన్డేలో మిచెల్ 137 పరుగులతో రాణించి జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించాడు. ఇదే మ్యాచ్‌లో కోహ్లీ కూడా శతకం (124) బాదినప్పటికీ, మిచెల్ ఇన్నింగ్స్ ముందు అది సరిపోలేదు. సిరీస్ ఆసాంతం చూపిన ఈ నిలకడైన ప్రదర్శన అతడి ర్యాంకింగ్‌ను అమాంతం పెంచింది.

తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, డారిల్ మిచెల్ 845 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ 795 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. వీరి తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. గతేడాది నవంబర్‌లో కేవలం మూడు రోజులు మాత్రమే నెంబర్ 1 స్థానంలో ఉన్న మిచెల్, ఇప్పుడు మరోసారి ఆ ర్యాంకును దక్కించుకోవడం విశేషం.

# ఐపీఎల్ 2026 షెడ్యూల్‌పై ఎన్నికల ప్రభావం.. వేదికలపై ఫ్రాంచైజీల మల్లగుల్లాలు

- రాష్ట్రాల ఎన్నికల కారణంగా ఐపీఎల్ 2026 షెడ్యూల్ విడుదలలో జాప్యం
- ఎన్నికల తేదీలు ఖరారయ్యాకే షెడ్యూల్ ప్రకటిస్తామన్న బీసీసీఐ
- ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్ హోం గ్రౌండ్స్‌పై వీడని సందిగ్ధత
- వారం రోజుల్లో వేదికలు ఖరారు చేయాలని ఫ్రాంచైజీలకు ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలలో జాప్యం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించే వరకు వేచి చూడాలని బీసీసీఐ నిర్ణయించింది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీలు తమ హోం గ్రౌండ్స్ విషయంలో ఇంకా స్పష్టత ఇవ్వకపోవడం కూడా ఈ ఆలస్యానికి మరో కారణంగా తెలుస్తోంది.అసోం, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల తేదీలు ఖరారైన తర్వాతే వాటికి ఇబ్బంది కలగకుండా ఐపీఎల్ షెడ్యూల్‌ను రూపొందించాలని బీసీసీఐ భావిస్తోంది. "ఎన్నికల తేదీల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నాం. అవి ఖరారయ్యాక, మ్యాచ్‌లకు, పోలింగ్‌కు అడ్డంకులు లేకుండా షెడ్యూల్ తయారు చేస్తాం" అని బీసీసీఐ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు తెలిపాయి.

**ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై గందరగోళం**

మరోవైపు ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై నెలకొన్న గందరగోళం కూడా షెడ్యూల్‌పై ప్రభావం చూపుతోంది. గతేడాది ఐపీఎల్ 2025 విజయోత్సవాల సమయంలో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించడంతో అక్కడ మ్యాచ్‌ల నిర్వహణను నిలిపివేశారు. ఇటీవల కొన్ని షరతులతో కూడిన అనుమతులు లభించినప్పటికీ, ఆర్‌సీబీ తమ హోం మ్యాచ్‌లన్నీ బెంగళూరులోనే ఆడుతుందా? లేక కొన్ని మ్యాచ్‌లను రాయ్‌పూర్‌కు తరలిస్తుందా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

ఇక, రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సీఏ)లో నెలకొన్న పరిపాలనా సమస్యల కారణంగా జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం లభ్యతపై సందేహాలున్నాయి. ఈ క్రమంలో పుణే వంటి బ్యాకప్ వేదికను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐ ఇప్పటికే రాజస్థాన్ ఫ్రాంచైజీకి సూచించింది. ఈ రెండు ఫ్రాంచైజీలు తమ హోం వేదికలను వారం రోజుల్లో ఖరారు చేయాలని బీసీసీఐ ఆదేశించినట్లు సమాచారం. ఈ రెండు అంశాలు తేలిన తర్వాతే ఐపీఎల్-2026 పూర్తి షెడ్యూల్‌పై స్పష్టత రానుంది.

# అన్ని వరల్డ్ కప్‌లు ఆడాను.. ఇంట్లో కూర్చొని టోర్నీ చూడడం కొత్తగా అనిపిస్తుంది: రోహిత్ శర్మ

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా దిగ్గజ క్రికెటర్ రోహిత్ శర్మకు ఎవరికీ లేని ఒక ప్రత్యేక రికార్డ్ ఉంది. అదేంటో కాదు ఇప్పటివరకు జరిగిన అన్ని టీ20 వరల్డ్ కప్ టోర్నీలు హిట్ మ్యాన్ ఆడేశాడు. 2007లో తొలిసారి మొదలైన టీ20 వరల్డ్ కప్ లో రోహిత్ ప్లేయర్ గా ఉన్నాడు. తొలిసారి జరిగిన ఈ పొట్టి ప్రపంచ కప్ ను ఇండియా సొంతం చేసుకుంది. అప్పటి నుంచి వరుసగా రోహిత్ టీ20 వరల్డ్ కప్ మిస్ కాకుండా ఆడాడు. ఓవరాల్ గా జరిగిన 9 టీ20 వరల్డ్ కప్ హిట్ మ్యాన్ ఆడి ఈ ఫార్మాట్ లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు.



2026 టీ20 వరల్డ్ కప్ ఇండియాలోనే జరగనుంది. తొలిసారి రోహిత్ శర్మ లేకుండా ఇండియా టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది. ఈ భావన తనకు చాలా కొత్తగా ఉందని హిట్ మ్యాన్ తెలిపాడు.. రోహిత్ శర్మ మాట్లాడుతూ.. " ఈ సారి జరగబోయే టీ20 వరల్డ్ కప్ ను మేము ఇంట్లో కూర్చొని చూడడం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఈ టోర్నీ ప్రారంభమైన తర్వాత ప్రతి వరల్డ్ కప్ నేను ఆడాను. తొలిసారి జట్టులో లేకపోవడం చాలా భిన్నంగా అనిపిస్తుంది. జట్టు టీ20 మ్యాచ్ లు ఆడుతున్నప్పుడు నేను జట్టులో మిస్ అవుతున్నాననే ఫీలింగ్ ఉండదు. కానీ వరల్డ్ కప్ లాంటి టోర్నీలో లేకపోతే మిస్ అవుతున్నా అనే ఫీలింగ్ కలుగుతుంది. ఇది నాకు కొత్త అనుభూతి. వరల్డ్ కప్ కోసం అందరిలాగే నేను ఎదురు చూస్తున్నాను". అని జియో హాట్ స్టార్ తో రోహిత్ శర్మ తెలిపాడు. 2026 వరల్డ్ కప్ కు 18 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. మరోసారి ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్ లో ఉండడంతో ఫ్యాన్స్ కు ఫుల్ మీల్స్ పక్కా. అంచనాలకు తగ్గట్టుగా ఆడితే భారత జట్టు టైటిల్ నిలబెట్టుకోవచ్చు. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.



నిధి అగర్వాల్ చిక్ ప్రీ-డ్రేప్డ్ లుక్

# సాయిపల్లవి పై అమీర్ ఖాన్ ప్రత్యేక దృష్టి





డ్యాన్సర్ గా, కొరియోగ్రాఫర్ గా కెరీర్ ప్రారంభించిన సాయిపల్లవి ఇప్పుడు భారతదేశపు ఐకాన్ స్టార్ గా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తోంది. అద్భుత నటిగా, పాన్ ఇండియన్ స్టార్ గా సాయిపల్లవి నిరూపిస్తోంది. టాలీవుడ్ కోలీవుడ్ మాలీవుడ్ సహా హిందీ చిత్రసీమలో ఇప్పుడు సాయిపల్లవి ప్రతిభ గురించిన చర్చ సాగుతోంది. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ అంతటి వాడే సాయిపల్లవిపై ప్రశంసలు కురిపించారంటే అర్థం చేసుకోవాలి.అంత పెద్ద స్థాయికి ఎదిగిన ప్రతిభావంతురాలు సాయిపల్లవిని చూసి దక్షిణాది గర్వించాల్సిన సమయం వచ్చింది. మొదటి సినిమా -ప్రేమమ్-తోనే నిరూపించిన సాయిపల్లవి నేడు మోస్ట్ వాంటెడ్ స్టార్లలో ఒకరిగా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తుంది. భారతీయ సినీపరిశ్రమల్లోని అగ్ర హీరోల సరసన సాయిపల్లవి నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా చిత్రాల్లో నటించే అవకాశం అందుకుంటోంది. అక్కడ రణబీర్ కపూర్ లాంటి పెద్ద హీరో సరసన రామాయణం లాంటి క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు అమీర్ ఖాన్ నిర్మాతగా, అతడి కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా రూపొందుతున్న -ఏక్ దిన్- అనే ప్రేమకథా చిత్రంలోను సాయిపల్లవి నటిస్తోంది.ఇది ఒక స్వచ్ఛమైన రొమాంటిక్ ఫిల్మ్. చాలా క్లాసిక్ రొమాన్స్ జానర్. ప్రేక్షకుడిగా నాకు భావోద్వేగాలతో కూడిన ప్రేమకథలంటే పిచ్చి. ఇది అచ్చం అలాంటి మ్యాజికల్ లవ్ స్టోరీ.. అని తెలిపారు. ఈ కథను మొదటిసారి విన్నప్పుడే తాను దానికి ఫిదా అయ్యానని, అందుకే తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నానని తెలిపారు.ఈ సినిమాతో హిందీలో అరంగేట్రం చేస్తున్న సాయి పల్లవిని ఆమిర్ ఆకాశానికెత్తారు. మేం సాయి పల్లవిని ఎంపిక చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నాము. తను అద్భుతమైన నటి.. ఈ సినిమాలో తన నటనతో ప్రాణం పోసింది! అని కొనియాడారు. తన కుమారుడు జునైద్ గురించి మాట్లాడుతూ.. జునైద్ కూడా చాలా బాగా నటించాడు. అతను నా కొడుకు కాబట్టి నేను ఎక్కువగా మాట్లాడకూడదు.. కానీ ఇద్దరూ కలిసి తెరపై మ్యాజిక్ చేశారు! అని చెప్పారు.-ఏక్ దిన్- చిత్రం 2016 నాటి పాపులర్ థాయ్ చిత్రం -వన్ డే-కి అధికారిక రీమేక్ అని సమాచారం. ఈ సినిమా 1 మే 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. టీజర్‌లో చూపించినట్లుగా జపాన్ వంటి మంచు ప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. జునైద్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఒక ఫీల్ గుడ్ అనుభూతిని ఇస్తుందని టీజర్ స్పష్టం చేస్తోంది.



రాయల్ బ్లూ మ్యాక్సీ డ్రెస్‌లో అషు రెడ్డి తాజా ఫోటో

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At FLAT NO. 31, RAJEEV NAGAR, VISAKHA A COLONY, NEAR JAMATHOTA, KILLIPALEM PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. "PEN POWER" vide PRGI Registration No. "APTEL/25/A4918" Editor: GANTYADA APPARAO. e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. Editor GANTYADA APPARAO.e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965